بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 8

సంచిక : 28

వార్షిక చందా 600/-రూ॥

13 జులై 2023 క్రీ, శ. 24 జుల్ హజ్ 1444 హి,ఖ. 13 వఫా 1402 హి, శ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَرَحۡمَتِیۡ وَسِعَتۡ کُلَّ شَیۡءٍ ؕ فَسَاَکۡتُبُہَا لِلَّذِیۡنَ یَتَّقُوۡنَ وَیُؤۡتُوۡنَ الزَّکٰوۃَ وَالَّذِیۡنَ ہُمۡ بِاٰیٰتِنَا یُؤۡمِنُوۡنَ (اعراف:157)

అనువాదం: నా అనుగ్రహము ప్రతి దానిని ఆవహించియున్నది. కనుక నేను దానిని (అనుగ్రహమును) ధర్మమును అనుసరించు వారి కొరకు, దానములు (జకాత్) చేయువారికి, మా సూక్తులను విశ్వసించు వారి కొరకు అనివార్య మొనరింతును. (ఆరాఫ్ : 157).

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ۔

**ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వంటి దివ్యశక్తి ప్రపంచములోని మరే ఇతర ప్రవక్తకు లభించలేదనునదే నా అభిమతం. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అద్భుతమైన ఆకర్షణ శక్తియే ఇస్లాం ప్రగతికి మూలముగా నిలిచింది.**

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దివ్యశక్తి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వంటి దివ్యశక్తి ప్రపంచములోని మరే ఇతర ప్రవక్తకు లభించలేదనునదే నా అభిమతం. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అద్భుతమైన ఆకర్షణ శక్తియే ఇస్లాం ప్రగతికి మూలముగా నిలిచింది. వారి ప్రవచనములలో గల ప్రభావము వలన వినేవారు సత్వరమే ముగ్దులయ్యేవారు వారు ఆకర్షించి వారిని పవిత్రులుగా మార్చిరి."

తమ అనుచరులలో వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఎటువంటి మార్పులు కల్పించారో తెలుపుచు వారిట్లనిరి. "అనుచరులను చూచినచో వారిలో అబద్ధమాడు వారెవరు కనిపించరు. అరబ్ దేశ ఆరంభ స్థితిని గమనించినచో వారు పాతాళములో పడియుండిరని కనిపించును. విగ్రాహారధనలో నిమగ్నమైయుండిరి. అనాథల ధనము ఆరగించుటలో, నిర్భయంగా, నిరాటంకంగా అన్ని రకాల పాపములను చేసేవారు. బందిపోటు దొంగల వలె జీవితము గడిపేవారు. సంక్షిప్తముగా చెప్పదలిచనచో శరీరము మొత్తం మలినములో మునిగిపోయెను. ప్రపంచ కన్నులను తెరిపించుటకు ఈ అద్భుత మొక్కటే చాలు."

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. ''ఒక్కరిని చక్కదిద్దుట ఎంతో కష్టమగును.'కాని ఇక్కడ ఒక జాతి సిద్ధము చేయబడెను. వారు ఎంచుకున్న సత్యము కొరకు మేకలు, గొర్రెల వలే ప్రాణాలనర్పించి తమ విశ్వాసము, వినయ ఉదాహరణను చూపినారు. వాస్తవానికి వారు భూమండల వాసులుగా కాకుండా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధన, మార్గదర్శనము, ప్రభావిత ఉపదేశము వలన ఆధ్యాత్మికులైరి. దివ్య గుణములు వారిలో ఏర్పడినవి........... ఇస్లాం ఈ ఆదర్శమును మనము ప్రపంచమునకు చూపిస్తాము. ఈ ఇస్లాం, మార్గదర్శనము వల్లనే భవిష్యవాణి రూపంలో అల్లాహ్ తఆలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరు "ముహమ్మద్" అని పెట్టెను. తద్వారా ప్రపంచములో వారు ప్రశంసించబడిరి. ఎందుకనగా వారు ప్రపంచమును శాంతి, సంధి, సద్గుణములు, పుణ్యముతో పూరించిరి." (మల్ఫూజాత్ సంపుటి3, పుట 84-86, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాడ్)

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఒకచోట ఇట్లు తెల్పిరి: "అనుచరులను చూడండి, వాస్తవానికి అనుచరుల ఉదాహరణలు సమస్త సందేశహరుల వలె గలవు. అల్లాహ్‌కు ఆచరణే ఇష్టమున్నది. మేకల వలె వారు తమ ప్రాణాలు సమర్పించిరి. ఆదమ్ అలైహిస్సలాం నుండి కొనసాగుచున్న ప్రవక్తృత్వ వైభవము వలె వారి సామెత గలదు." (అనగా ప్రవక్తుత్వ రూపము, చిత్రము, స్థాయిని ఊహించుకోవడం జరుగుతుందో అది ఆదమ్ అలైహిస్సలాం నుండి కొనసాగుచున్నది). మరల ఇట్లనిరి: " కాని ఇది అర్థమయ్యేది కాదు. కాని సత్యము, విశ్వసనీయత ఇట్లుండునని అనుచరులు మెరిపించి చూపిరి." మరల వారిట్లనిరి: "వారు అనుభవిస్తూ గడిపిన కష్టముల జీవితమునకు ఉదాహరణ కూడ ఎక్కడా లభించదు. అనుచరుల వర్గము విచిత్రముగా యుండెను, ఆదర్శవంతమైన, అనుసరించ దగిన వర్గమది. వారి హృదయములు నమ్మకముతో నిండియుండెను." మరల ఇట్లనిరి: "నమ్మకము ఏర్పడిన తరువాత క్రమ క్రమంగా ధనము త్యాగము చేయుటకు మనసు కోరును. నమ్మకము పెరిగిన తరువాత అతడు అల్లాహ్ కొరకు ప్రాణమిచ్చుటకు సిద్ధమగును."(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 42, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాడ్)

"పరిపూర్ణ దాసులు అల్లాహ్ తాలాకే అంకితమై పోతారు. వీరిని గూర్చియే అల్లాహ్ తాలా لَا تُلۡہِیۡہِمۡ تِجَارَۃٌ وَّلَا بَیۡعٌ عَنۡ ذِکۡرِ اللّٰہِ అని తెలుపెను. దేవునితో ఒక స్వచ్ఛమైన అనుబంధాన్ని, అభిమానాన్ని హృదయంలో ఏర్పర్చుకున్నప్పుడు అది అతని నుండి వేరు కాలేదు. ఆ స్థితిని మనము ఈ విధముగా అంచనా వేయవచ్చును. ఒకరి పిల్లవాడు అనారోగ్యమునకు గురి అయినచో తల్లి ఎక్కడికి వెళ్ళినను, ఏ పని చేయుచున్నను ఆమె మనస్సు, ఆలోచనలు మాత్రం ఆ పిల్లవాడి దగ్గరే ఉంటాయి. అదే విధముగా అల్లాహ్ తాలాతో స్వచ్ఛమైన అభిమానమును, అనుబంధమును ఏర్పర్చుకున్న వారు ఎట్టి పరిస్థితులలో కూడ అతని స్మరణను మర్చిపోలేరు."..

"వారు గొప్ప గొప్ప మార్పులు ఏర్పరచుకున్నరనుటకు ఈ ఒక్క సూక్తియే సరిపోవును. వారికి ఉదాహరణలు ఎక్కడా అన్వేషించినా కూడ కనిపించవని ఆంగ్లేయిలు కూడ ఏకభవిస్తూన్నారు. అరబ్బులు సంచారకులు, అయినను వారిలో ఎంతటి ధైర్యము?, సాహసము! ఆశ్చర్యంను కల్పిస్తుంది."

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 304, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాడ్)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

హజ్రత్ హుజైఫా రజియల్లాహ్ అన్హు ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను ఇలా విన్నాను. హుజూర్ (స) ఇలా తెలిపారు. "ఒక వ్యక్తి మరణించాడు. నీవు ఏమి చేసేవాడివి? అని అతడిని ప్రశ్నించడం జరిగింది. అందుకు అతడు నేను ప్రజలతో వ్యాపారం చేసేవాడిని. ధనవంతులకు అవకాశాన్ని కల్పించే వాడిని. పేదవారిని క్షమించేవాడిని అని సమాధానం ఇచ్చాడు.

హజ్రత్ అబూ మసూద్ రజియల్లాహ్ అన్హు ఇలా తెలిపారు. నేను కూడ ఆ కథనాన్ని (హదీస్‌ను ) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా విన్నాను.

హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు. ఒక వ్యక్తి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని తన ఒంటెను కొనుగోలు చేయుమని విన్నవించు కున్నాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని ఒంటెను కొనుగోలు చేయుమని ఆదేశించారు. అప్పుడు అనుచరులు మనకు అతని ఒంటె కంటే ఉమర్ యొక్క ఒంటె చాలా తక్కువ ధరకు లభిస్తుంది అని విన్నవించు కున్నారు. అందుకు ఆ వ్యక్తి హుజూర్ (స)తో " హుజూర్ (స) మీరు నాకు అధిక ధర ను చెల్లించినచో అల్లాహ్ కూడ మీకు అధిక సంపదను అందించును" అని అన్నాడు. అందుకు హుజూర్ (స) అతనికి ఆ మొత్తాన్నే చెల్లించండి. ఎందుకనగా ఉత్తమముగా వ్యవహరించు వారే ఉత్తములు అనబడుతారు అని తెలిపారు.

ఈ సంచికలో ...........

1) దైవ మార్గంలో ఖర్చు చేయడం. ఉపన్యాసం ......2 వ పేజిలో

2) 09 జూన్ 2023 నాటి జుమా ప్రసంగం ..........3 పేజిలో.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## వ్యాసం: దైవ మార్గములో ఖర్చు చేయడం.

వ్యాసకర్త: **మౌలాన అతావుల్ ముజీబ్ రాషిద్**

(ఇమాం మస్జిద్ ఫజల్ లండన్)

అల్లాహ్ తాలా మానవున్ని ఈ ప్రపంచములో కేవలం తన దాసునిగా జీవితం కొనసాగిస్తూ , తన అనుగ్రహములను పొందు మార్గములను అనుచరించుటకే పుట్టించెను. తద్వారా మానవుడు ఈ ఆచరణాత్మక లోకం నుండి ఫలితములు అందించబడు లోకమునకు వెళ్లినప్పుడు తన జీవిత లక్ష్యంలో ఉత్తీర్ణుడై దైవానుగ్రహపు శాశ్వతమైన స్వర్గపు తోటలో ప్రవేశించును. ఈ వైభవోపేతమైన సాధన కోసం అల్లాహ్ తాలా మానవునికి కల్పించిన సువర్ణవకాశాలలో ఒక అవకాశం దైవ మార్గములో ఖర్చు చేయడం. అనగా అల్లాహ్ ప్రీతిని పొందుటకై స్వచ్ఛమైన మనస్సుతో ఖర్చు చేయడం. ఈ వ్యాసంలో ఈ అంశానికి చెందిన కొన్ని విషయాలను నేను మీ ముందు ప్రస్తావించెదను.

**పవిత్ర ఖుర్ఆన్ సూక్తులు:**

విశ్వాసుల సన్మార్గం, మార్గదర్శకం కోసం అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్ రూపంలో ఒక సంపూర్ణ ధర్మ శాస్త్రమును అవతరింపజెసెను. ఆ ధర్మ శాస్త్రమునకు **హుదన్ ల్లిన్నాస్** అని, ప్రత్యేకించి **హుదన్ లిల్ ముత్తఖీన్** అని నామకరణము కూడ చేశాడు. అందులో మానవుడు తన జీవిత లక్ష్యమును సాధించుటకు కావలసిన అవసరాలకు చెందిన అంశాలన్నింటిని ఎంతో స్పష్టముగా వివరించాడు. ఆ అంశాలలో ఒక ప్రముఖమైన అంశంగా దైవ మార్గంలో తన సంపధను ఖర్చు చేయుటను చెప్పుకోవచ్చును. ఎంతో ప్రోద్భలముతో, ఎంతో విశ్లేషనలతో పవిత్ర ఖుర్ఆన్‌లో బోధించిన విధానమును చూసినచో దైవ మార్గంలో ఖర్చు అంశంకు ఎంత ప్రాముఖ్యత ఉన్నదో మనకు అర్థమవుతుంది. అంతేగాకుండా ఆ మార్గంను అనుసరించినప్పుడే మానవుని జీవిత లక్ష్యం నెరవేరుతుందనే విషయం కూడ అర్థమవుతంది.

పవిత్ర ఖుర్ఆన్ పారయణం ప్రారంభించాగానే బఖర అధ్యాయపు ప్రారంభపు ఈ సూక్తి మన శ్రద్ధను తనవైపు త్రిప్పుకొంటుంది. అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను:

**"జాలికల్ కితాబు లా రైబ ఫిహీ, హుదల్లిల్ ముత్తకీన్ "**

**(బఖర:3)**

అనగా ఈ పవిత్ర ఖుర్ఆన్ ఒక సమగ్ర మరియు సంశయము లేని ఎంతో వైభవోపేతమైన వాగ్దాత గ్రంథము. మరియు ధర్మ నిష్టాపరులకు ఇది మార్గదర్శకము. ఇక్కడ తలెత్తు సందేహం ఏమిటనగా, విశ్వాసులనగా ఎవరు?. మానవుడు విశ్వాసిగా ఎలా మారగలడు?. ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను.

" **అల్లజీన యూమినూన బిల్ ఘైభి వ యుఖీ మూనస్వలాత వ మిమ్మ రజక్‌నాహుం యున్ఫికూన్** "

**(బఖర:4)**

విశ్వాసులనగా, కంటికి కనబడని దానిని విశ్వసించి ప్రార్థనలు సల్పువారు, మేమిచ్చిన దానిలో నుండి ఖర్చు చేయువారు.

ఈ సూక్తిలో ధర్మనిష్టాపరులకు అనగా వాస్తవముగా సఫలీకృతలు అగువారికి చెందిన రెండు ప్రాథమిక గుర్తులను తెలియజేయడమైనది. ఈ గుర్తుల ద్వారనే వారిని త్వరగా గుర్తుపట్టగలము. చివరికి మానవుడు ఈ మార్గాలను అనుసరించే తన జీవిత లక్ష్యమును, దేవుని ప్రీతిని, సామిప్యంను పొందగలడు.

ఈ సూక్తిలో అల్లాహ్ తాలా ధర్మ నిష్టాపరతను అనుసరించు, ధర్మనిష్టాపరతను అనుసరించని వ్యక్తికి చెందిన చిహ్నాము తెలుపడమైనది. ధర్మ నిష్టాపరుడు తన జీవితపు క్షణక్షణంను సమర్పించుకొను విధముగా తన జీవితమును జీవిస్తాడు. అంతేగాకా అతడు పొందినదంతయు కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహము కరుణల వలనే సాధించాననే అవగాహనను కూడ కల్గి ఉంటాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ నగ్న సత్యాన్ని ఎంతో అద్భుతముగా తెలియపర్చారు:

**అన్ని నీవు అనుగ్రహించినవే, ఇంటి నుండి నేనేమి తీసుకరాలేదు.**

ఆ అధికారిపై పూర్తి నమ్మకం కల్గిన తరువాతనే ఒక విశ్వాసుని జీవితము మంతయు ఈ విధముగా కొనసాగును. అనగా అతడు తన ప్రతి వస్తువును దైవానుగ్రహముగానే భావించి ఎంతో సంతోషంతో, నమ్మకంతో, స్వచ్ఛతతో, విశ్వాసంతో దేవుని మార్గంలో ఖర్చు చేయును, చేస్తూనే ఉండును. తన ధనము, ప్రాణము, గౌరవము, మానమును, తన దైవ శక్తి యుక్తులనుఅతని మార్గములో అర్పిస్తూనే ఉంటాడు. అతని మార్గంలో సర్వం సమర్పించిన తరువాత అతని అంతర్మధనం నుండి ఈ శబ్ధం వినిపించును.

**ప్రాణమును అర్పించెను, అది కూడ అతను ఇచ్చినదే**
**వాస్తవమేమనగా దాని హక్కు నెరవేరలేదు.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయంను ఎంతో వివేక దృష్టితో ఈ విధముగా తెల్పిరి:

**దేవున్ని ఆ ప్రజలే ప్రేమిస్తారు,**
**ఎవరు తమ సర్వస్వమును అతనిపై అర్పించెదరో.**
**ఉంటారు రాత్రింభవళ్ళు ఆ భావనల చింతనలోనే,**
**ఆ అధ్వితీయుడు ఎప్పుడు ప్రీతిని చూపునని.**
**సమర్పించిరి అతనికి, ధనము, ప్రాణమును పదే పదే,**
**అయినా కూడ భయం వారి గుండెలలోనే ఉన్నది.**

ధార్మిక అవసరాల కోసం తమ ధనమును ఖర్చు చేయు అంశంను గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో విరివిగా ప్రస్తావించడం జరిగినది. అల్లాహ్ తలా ఈ విషయంలో పదే పదే ప్రోద్భల్యం చూపించాడు. సర్వజ్ఞుడైన మీ దైవం మీరు చేయు ధన త్యాగాలను వీక్షించును, గ్రహించును. అంతేగాకా అతడు వారి సత్కర్మలకు ఫలములను లెక్కగట్టి కాకుండా అసంఖ్యాకముగా, అతడు కోరిన వారికి అనంతముగా అనుగ్రహిస్తూనే ఉంటాడు.

అల్లాహ్ తాలా దైవ మార్గంలో ఖర్చు చేయు విషయమును దైవ మార్గములో పోరాడు అంశంతో సమానముగా పోల్చాడు. పైగా దీనిని ఒక వ్యాపార దృక్పథంగా వర్ణించాడు.

ఈ విషయాన్ని తెల్పుచూ అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెలుపెను:

"ఓ విశ్వాసులారా! మిమ్ములను ఒక బాధకరమైన శిక్ష నుండి ముక్తి నిచ్చు వ్యాపారమును గూర్చి మీకు నేను తెల్పుదునా?, మీరు అల్లాహ్‌ను, అతని ప్రవక్తను విశ్వసించుము, అల్లాహ్ మార్గము నందు తమ ఆస్తి పాస్తులను, తన ప్రాణములతో యుద్ధము చేయుము, మీరు గుర్తెరిగినచో ఇది మీకు చాలా ఉత్తమమైనది. అతడు మీ పాపాలను క్షమించును, తీరములలో పంట కాలువలు ప్రవహించు స్వర్గములలో సదా ఉండు, స్వర్గములోని పవిత్ర గృహములలో మిమ్ములను ప్రవేశింప జేయును. ఇది చాలా గొప్ప విజయము. మీరు చాలా ఇష్టపడు మరొక శుభవార్త కూడ అల్లాహ్ వైపు నుండి సహాయము సమీప విజయమున్నది. కనుక నీవు విశ్వాసులకు శుభవార్త నిమ్ము."

**(సూరహ్ సఫ్ : 11-14)**

ఈ సూక్తులలో అల్లాహ్ తాలా దైవ మార్గములో ఖర్చు చేయుటలో గల శుభములను సంక్షిప్తముగా, సంపూర్ణముగా వివరించడం జరిగింది. ప్రపంచములో లభించే బహుమానములు, దేవుని సహాయ సహకారములను గూర్చి కూడ ఇందులో పేర్కొనడం జరిగింది. అంతేగాకా ప్రళయ కాలంలో భయంకరమైన శిక్షల నుండి ముక్తిని పొందు మార్గములను గూర్చి, పాపముల క్షమాపణలను గూర్చి , శాశ్వతమైన దేవుని స్వర్గపు తోటలలో ప్రవేశించు విధానాలను గూర్చిన శుభవార్తలను ఇవ్వడం జరిగింది. ఆర్థిక త్యాగాలతో దైవ మార్గములో పోరాడు వారికి అల్లాహ్ తాలా యొక్క ఈ అనుగ్రహములన్నియు లభించును. ఈ అనుగ్రహములతో వారి ఇహ, పర లోకముల సంచులు నిండుతాయి.

ఈ అంశంను గూర్చి మరొక సూక్తిలో ఈ విధముగా గలదు:

**ఇన్నల్లాహ్ ష్తర మినల్ మూమినీన అన్‌పునహుం వ అమ్ వాలుహుం బి అన్నలహుం జన్నత. (తౌబహ్: 111)**

అనగా: నిశ్చయముగా అల్లాహ్ విశ్వాసుల నుండి వారి ప్రాణాలను, వారి ధనమును వారికి స్వర్గమునిచ్చుటకై విక్రయములు జరుపెను.

చేసిన వాగ్ధానాలను నెరవేర్చు సత్యమైన అల్లాహ్ నుండి ఒక వ్యక్తికి తాను జీవించి ఉండగానే స్వర్గమును పొందు శుభవార్త లభించినచో అతడు తన జీవిత లక్ష్యమును పొందిన వాడగును. ఈ సూక్తి చివరి భాగంలో అల్లాహ్ తాలా ఆర్థిక త్యాగాలను చేయు సైనికులకు ఎంతో స్పష్టముగా పదాలతో ఈ శుభవార్తనిచ్చెను. అదేమనగా, తమ రక్తంను చెమటగా మార్చి సంపాదించిన పవిత్ర సంపధ నుండి నా ప్రీతి కొరకు ఖర్చు చేయు వారలారా! నేను మీకు తెల్పునదేమనగా,

**ఫస్తబ్‌షిరూ బిబఇకు ముల్లజి బాయఅతుం బిహి వ జాలిక హువల్ ఫౌజుల్ అజీం. (తౌబహ్: 111)** **(10వ పేజిలో)**

# జుమా ప్రసంగము

నేడు బదర్ యుద్ధం కంటే ముందుగా జరిగిన కొన్ని దాడులు మరియు యుద్ధ చర్యలను గూర్చి సంక్షిప్తముగా ముందుగా ప్రస్తావించుతాను. ఆ తరువాత మక్కాకు చెందిన అవిశ్వాసులు యుద్ధం చేసిన సన్నహాలను గూర్చి కూడతెలియపరుస్తాను. ఇన్షా అల్లాహ్.

హిజ్రి 1వ సంవత్సరం షవ్వాల్ మాసంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ హారిస్ రజికు 60 మంది ముహాజిర్ అనుచరులతో కూడిన బృందాన్ని అప్పగించి రబీఘ్ సమీపంలో ఉన్నటు వంటి సనియ్యతుల్ మరా వైపు సాగనంపారు.

వద్దాన్ యుద్ధం లేదా అబ్వా యుద్ధం. ఈ యుద్ధ సన్నహాలు హిజ్రి 2వ సంవత్సరం సఫర్ మాసంలో జరిగాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం 60 నుండి 70 మంది ముహాజిర్ అనుచరులతో కలిసి అబ్వా లేదా వద్దాన్ వైపు బయలు దేరినారు. చరిత్రకారుడైన ఇబ్నే సఅద్ దృష్టిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా యుద్ధంలో పాల్గొనడానికి బయలుదేరడం ఇదే మొదటిసారి.

బదర్ మొదటి యుద్ధం. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉషైరహ్ యుద్ధ సన్నహాల నుండి మదీనాకు తిరిగి వచ్చి పూర్తిగా 10 రోజులు కూడ గడవక ముందే కుర్జ్‌బిన్ జాబిర్ రజి మదీనాలో ఉన్నటు వంటి కంచెలపై దాడి చేశాడు. విషయం తెలుసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని వెంబడించారు. ఈ క్రమంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జైద్ బిన్ హారిస్ రజిను మదీనాకు ఉపాధ్యక్షుడిగా నియమించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతడిని వెంబడించు క్రమంలో బదర్ సమీపంలోని సఫ్వాన్ పేరుగల ప్రాంతానికి చేరుకున్నారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ వ్యాపార బృందం తిరిగి వస్తున్న సమాచారాన్ని తెలుసుకొని ముసల్మానులను కూడ తమతో రమ్మని పిలుపు నిచ్చారు. ఈ క్రమంలో ఇలా అన్నారు. ఫలాన బృందం ఖురైష్‌ల వ్యాపార బృందం. అందులో ఖురైష్‌ల సంపద మొత్తం ఉన్నది. కావున మీరు బయలు దేరండి. బహుశా అల్లాహ్ తాలా మీకు యుద్ధ సంపదను అనుగ్రహించవచ్చును.

మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలలైహి వసల్లం ఆ వ్యాపార బృందాన్ని అడ్డుకోవడం కోసం తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి మరియు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి ఇద్దరు అనుచరులను వారి సమాచారాన్ని తెలుసుకొని రమ్మని పంపారు. వారు ఇరువురు ఆ వ్యాపార బృందంను గూర్చి సమాచారంను సేకరించి తిరిగి మదీనా చేరుకునే సమయానికి ముందే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ వైపు బయలు దేరినారు.

మరోవైపు అబూ సుఫ్యాన్ ఎంతో తెలివిగా సమాచారంను సేకరిస్తూ ముసల్మానుల నుండి తమను తాము కాపాడుకుంటూ ప్రయాణించసాగాడు. అతడు వేగంగా తమ వ్యాపార బృందం వద్దకు వెళ్ళి తమ మిత్రులను సాధారణ మార్గంలో కాకుండా సముద్రపు మార్గం ద్వారా ప్రయాణిస్తూ, బదర్ ప్రాంతానికి రాకుండానే వేగంగా మక్కా వైపు బయలు దేరినాడు.

యుద్ధం కోసం అవిశ్వాసుల ఏర్పాట్లు, ప్రయాణం, మరియు ఇతర వివరాలను గూర్చి తదుపరి జుమాలో ఇన్షా అల్లాహ్ ప్రస్తావించుతాను. చాలా వివరముగా ఉన్నాయి.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 09 జూన్ 2023, (09 ఎహసాన్ 2023) మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్ యు.కేలో చేసిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ప్రస్థానం తదుపరి ఏర్పడిన నూతన పరిస్థితులు, బదర్ యుద్ధానికి కారణాలు, మక్కాకు చెందిన అవిశ్వాసులకు వ్యతిరేకముగా చేసిన ప్రయత్నాలు, వారి చెడు ఉద్దేశాలను అడ్డుకోవడానికి ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేపట్టిన కార్యక్రమాలను గూర్చి కొద్దిగా ప్రస్తావించడం జరిగింది. నేడు బదర్ యుద్ధం కంటే ముందుగా జరిగిన కొన్ని దాడులు మరియు యుద్ధ చర్యలను గూర్చి సంక్షిప్తముగా ముందుగా ప్రస్తావించుతాను. ఆ తరువాత మక్కాకు చెందిన అవిశ్వాసులు యుద్ధం చేసిన సన్నహాలను గూర్చి కూడతెలియపరుస్తాను. ఇన్షా అల్లాహ్.

హజ్రత్ హంజా చేపట్టిన దాడి. హిజ్రి 1వ సంవత్సరం రమజాన్ మాసంలో చేపట్టిన మొట్ట మొదటి దాడి ఇది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా ఈ బృందాన్ని పంపించారు. ఈ దాడిని సైపుల్ బహర్ అని కూడ పిలుస్తారు. ఈ బృందం పట్టుకున్న పతాకము తెలుపురంగులో ఉన్నది. ఈ పతాకమును అబూ మర్సదు ఘనవీ రజియల్లాహ్ తాలా చేతపట్టుకున్నారు. ఈ సైనిక బృందాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 1వ సంవత్సరం రమజాన్ మాసంలో పంపారు. ఈ బృందానికి నాయకుడిగా హజ్రత్ హంజా బిన్ అబ్దుల్ ముత్తలిబ్‌ను నియమించడం జరిగింది. వారికి తోడుగా 30 మంది ముహాజిరు అనుచరులు ఉన్నారు. వీరందరు ఈస్ అనే ప్రాంతానికి సమీపంలో ఉన్నటు వంటి ఎర్ర సముద్రపు అంచు వరకు వెళ్ళారు. ఈ క్రమంలో అబూ జహల్ నాయకత్వంలో సిరియా నుండి వస్తున్న ఒక వ్యాపార బృందం వీరికి ఎదురు పడింది. ఈ ఈస్ అనే ప్రాంతం రాబిఘ్ అనే ప్రాంతానికి ఉత్తర దిక్కున 30 కిలో మీటర్ల దూరంలో సానియతుల్ మరాఅ అనే ప్రాంతంలో ఉన్నది. రాబిఘ్ అనే ప్రాంతం మదీనా నుండి 240 కిలో మీటర్ల దూరంలో ఉన్నది. ఈ ప్రాంతంలోనే జునాబతుల్ ఈస్ అనే పేరు గల ఒక చెలిమ గలదు. ఈ చెలిమ చుట్టే ముళ్ళ చెట్లుతో కూడిన అడివి ప్రాంతం గలదు. అందుకే ఈ ప్రాంతానికి ఈస్ అనే పేరు పడింది. ఈ ప్రాంతంలో బనూ సులైం ప్రజలు నివాసం ఉండేవారు. సిరియాకు వెళ్ళే ఖురైష్‌ల వ్యాపార బృందాలు ఇక్కడి నుండే ప్రయాణించేవి. మొత్తానికి ఇరుపక్షాల వారు యుద్ధం కోసం వరుసలో సిద్ధమైనారు. ఎదురెదురుగా నిలబడ్డారు. ఇక యుద్ధం ప్రారంభించడమే ఆలస్యం కాని అంతలోనే బనూ సులైమ్ తెగకు చెందిన నాయకుడు ఇరు వర్గాల వారిని శాంతింపజేయగా ఇరు వర్గాల వారు ఎవరి దారిన వారు వెళ్ళిపోయారు. (అట్లస్ సీరత్ నబవీ, పుట 193, 194, ప్రచురణ దారుల్ స్సలాం రియాజ్ 1424 హిజ్రి.)

మరల ఉబేదహ్ బిన్ హారిస్ యుద్ధ బృందం. హిజ్రి 1వ సంవత్సరం షవ్వాల్ మాసంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ హారిస్ రజికు 60 మంది ముహాజిర్ అనుచరులతో కూడిన బృందాన్ని అప్పగించి రబీఘ్ సమీపంలో ఉన్నటు వంటి సనియ్యతుల్ మరా వైపు సాగనంపారు.

అక్కడ వీరికి అబూ సుఫ్యాన్ తన రెండు వందల మంది అశ్వదళంతో ఎదురు పడ్డాడు. ఇరువైపుల నుండి బాణాలు వేసుకున్నారు. అంతేగాని యుద్ధం మాత్రం యుద్ధ విధానంలో జరుగలేదు. హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి ఆ రోజున అందరి కంటే ముందుగా బాణాన్ని వేశారు. ఇంతకు ముందుకూడ ముసల్మానులు మరియు అవిశ్వాసుల మధ్య ఎలాంటి విల్లు యుద్ధం కూడ జరుగలేదు. కావున ఈ విల్లు యుద్ధం ఇస్లామీయ చరిత్రలో మొదటి ఘట్టంగా చెప్పుకోవచ్చును. ఈ కారణంగా హజ్రత్ సఅద్ రజికు చాలా గర్వంగా ఉండేది. ఆ తరువాత ఇరు వర్గాల వారు తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్ళిపోయారు. సనియ్యతుల్ మరఅ రబీఘ్ంు నగరానికి ఉత్తర దిశలోసుమారు 25 కిలో మీటర్ల దూరంలో ఉన్నది. మదీనా నుండి సుమారుగా 200 కిలో మీటర్ల దూరంలో ఉన్నది.

(అట్లస్ సీరత్ నబ్వీ సల్లల్లాహు అలైహి వసల్లం పుట 196, ప్రచురణ దారుస్సలాము రియాజ్ 1424హిజ్రి)

మరల హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి సైనిక బృందం. హిజ్రి 1వ సంవత్సరం కొన్ని కథనాల ప్రకారం హిజ్రి రెండవ సంవత్సరం న రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజికు 20 మంది అనుచరులపై నాయకుడిగా నియమిస్తూ సాగనంపారు. అదే విధముగా " వారు ఖరార్ లోతట్టు ప్రాంతంను దాటి ముందుకు వెళ్ళకూడదు" అని ఆదేశించారు. కావున ఆ సైనిక బృందం కాలి నడకన బయలుదేరింది. వారు పగలు ఎవరికి క నిపించకుండా దాక్కుంటూ రాత్రివేళ ప్రయాణం చేసేవారు. మొత్తానికి అలా వారు ఖరార్ ప్రాంతానికి చేరుకున్నారు. ఈ బృంద ముఖ్య ఉద్దేశం ఖురైష్ల వ్యాపారా బృందాన్ని అడ్డుకోవడం. కాని ఈ బృందం ఖరార్ ప్రాంతానికి చేరుకోని వివరాలు సేకరించగా అప్పటికే వ్యాపార బృందం అక్కడి నుండి వెళ్ళిపోయిందని తెలిసింది. కావున ఇక ఏమి చేయలేక వారు ఎలాంటి కార్యక్రమము చేపట్టకుండానే తిరిగి వచ్చారు. ఖరార ను గూర్చి ఈ విధముగా పొందుపర్చడం జరిగింది. అనగా ఖరార అనగా శబ్దం చేస్తూ ప్రవహించునట్టి నది. ఈ నది పరివాహక ప్రాంతం హిజాజ్ కు సమీపంలో ఉన్నటు వంటి జుహఫా ప్రక్కనే ఉన్నది.

(అట్లస్ సీరతున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం, పుట 199, ప్రచురణ దారుస్సలాము రియాజ్ 1424 హిజ్రి).

మరల వద్దాన్ యుద్ధం లేదా అబ్వా యుద్ధం. ఈ యుద్ధ సన్నహాలు హిజ్రి 2వ సంవత్సరం సఫర్ మాసంలో జరిగాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం 60 నుండి 70 మంది ముహాజిర్ అనుచరులతో కలిసి అబ్వా లేదా వద్దాన్ వైపు బయలు దేరినారు. చరిత్రకారుడైన ఇబ్నే సఅద్ దృష్టిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా యుద్ధంలో పాల్గొనడానికి బయలుదేరడం ఇదే మొదటిసారి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ బిన్ ఉ బాదహ్ రజిను మదీనాకు ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఆ తరువాత హుజూర్ (స) అబ్వా ప్రాంతానికి చేరుకున్నారు. ఖురైష్ల వ్యాపార బృందాలను అడ్డుకోవడమే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖ్యోద్దేశం. కాని హుజూర్ (స) ఆ ప్రాంతానికి చేరుకోవడానికి ముందే వ్యాపార బృందం అక్కడి నుండి వెళ్ళిపోయింది. ఈ క్రమంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ప్రాంతంలో ఉన్నటు వంటి బనూ జమ్రా తెగకు చెందిన నాయకుడు మక్షీబిన్ అమర్ వసమ్రీతో ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పంద సారంశమేమనగా హుజూర్ (స) బనూ జమ్రా తెగవారిపై దాడి చేయకూడదు. అదే విధముగా బనూ జమ్రా తెగవారు కూడ హుజూర్ (స)కు వ్యతిరేకముగా ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకూడదు. ఇతరుల వ్యతిరేక కార్యకలాపాలలో కూడ పాల్గొనకూడదు. హుజూర్ (స) శత్రువులలో ఎవరికి కూడ సహాయాన్నిఅందిచకూడదు. ఈ ప్రయాణంలో హుజూర్ (స) మదీనా నుండి 15 రోజుల వరకు బయటే ఉన్నారు. వద్దాన్ను గూర్చి ఇలా లిఖించబడింది. ఈ ప్రాంతం మక్కా మరియు మదీనాల మధ్యలో ఉన్నది. అబ్వా నుండి 13 కిలో మీటర్ల దూరంలో ఉన్నది. ఈ ప్రాంతంలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తల్లిగారు మృతి చెందారు. జుహ్ఫా నుండి ఈ ప్రాంతం సుమారు 100 కిలో మీటర్ల దూరంలో ఉన్నది. (అట్లస్ సీరతున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం పుట 202, ప్రచురణ దారుస్సలాం రియాజ్ హిజ్రి 1424).

ఈ ప్రాంతాల పేర్లు, ఈ కిలోమీటర్ల దూరం నేను ఇక్కడ ప్రస్తావించడానికి గల కారణం కొంత మంది అహ్మదీయులు ఆయా ప్రాంతాలను సందర్శించాలని ఆశిస్తుంటారు. లేదా ఉమ్రా సమయంలో ఆయా చారిత్రాత్మక ప్రాంతాలను సందర్శించే ప్రయత్నంచేస్తుంటారు. కావున ఆయా ప్రాంతాలను గూర్చి వివరముగా తెల్పుచున్నాను.

బువాత్ యుద్ధ సన్నాహం: హిజ్రి రెండవ సంవత్సరం రబీఉల్ అవ్వల్ మాసంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంల హజ్రత్ సఅద్ బిన్ మాఅజ్ రజిను మక్కాకు అమీర్గా నియమించి, తమ రెండు వందల అనుచరులతో కలిసి ఖురైష్ల వ్యాపార బృందాన్ని అడ్డుకోవడానికి బయలుదేరినారు. ఆ వ్యాపార బృందంలో ఉమయ్య బిన్ ఖలఫ్తో పాటు మరో 100 మంది ఖురైషులు ఉన్నారు. వారితో 2500ల ఒంటెలు ఉన్నాయి. హుజూర్ (స) రజ్వాకు సమీపంలో ఉన్నటు వంటి బువాత్ ప్రాంతానికి చేరుకున్నారు. కాని అక్కడ హుజూర్ (స) కు ఎవరు ఎదురుపడలేదు. కావున హుజూర్ (స) తిరిగి మదీనాకు చేరుకున్నారు. ఈ సైనిక బృందానికి తెలుపు రంగు గల పతాకమును ఏర్పాటు చేయగా, దానిని హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి ఎత్తుకున్నారు. బువాత్ను గూర్చి ఈ విధముగా గలదు. ఈ ప్రాంతం జుహైన తెగకు చెందిన రెండు పర్వత శ్రేణుల మధ్యలో మక్కా నుండి సిరియా వెళ్ళుమార్గంలో ఉన్నది. వీటితోపాటే రజ్వా అనే ప్రముఖ పర్వత శ్రేణి కూడ ఉన్నది. మదీనా నుండి బువాత్ సుమారు 100 కిలో మీటర్ల దూరంలో ఉన్నది.

(ఇట్లస్, సీరతున్నబి, సల్లల్లాహు అలైహి వసల్లం, పుట 204, ప్రచురణ దారుస్సలాం రియాజ్ హిజ్రి 1424)

ఉషైర యుద్ధ సన్నాహం: ఖురైష్లకు చెందిన ఒక వ్యాపార బృందం మక్కా నుండి బయలు దేరారు అని, మక్కా వారు ఆ వ్యాపార బృందంలో తమ మొత్తం ధనాన్ని పెట్టుబడిగా పెట్టారని, ఫలితముగా వచ్చే లాభము మొత్తాన్ని ముసల్మానులను రూపుమాపడం కోసం ఖర్చు చేయాలనే సంకల్పంతో ఖర్చు చేయాలని సంకల్పించిన విషయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసింది. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి రెండవ సంవత్సరం జమాది ఉల్ అవ్వల్ లేదా మరొక కథనము ప్రకారం జమాది ఉస్సాని మాసంలో 150 నుండి 200 మంది అనుచరులతో కలిసి వారిని కట్టడి చేయుటకు బయలు దేరినారు. ఈ క్రమంలో హుజూర్ (స) ఉషైర ప్రాంతానికి చేరుకోగా హుజూర్ (స)కు ఖురైష్ల ఆ వ్యాపార బృందం కొన్ని రోజుల క్రితమే అక్కడి నుండి వెళ్ళిపోయిన విషయం తెలిసింది. కావున హుజూర్ (స) మక్కా మరియు మదీనాల మధ్య ఉన్న బనూ ముద్లిజ్ ప్రాంతంలో యన్బీ చుట్టు ప్రక్కల పరిసరాలకు ఉషైర అని నామకరణం చేయడమైనది. హుజూర్ (స) అక్కడ కొన్ని రోజులు బస చేసి బనూ ముద్లిజ్ మరియు బనూ జమ్రా మరియు వారికి చెందిన మిత్ర పక్షాల వారితో శాంతి ఒప్పందం చేసుకొని ఆ తరువాత మదీనాకు తిరిగి వచ్చారు. ఖురైష్ మక్కాకు చెందిన ఈ వ్యాపార బృందమే తిరిగి మక్కా వస్తున్నప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని వెంబడించుటకు మరల బయలుదేరినారు. ఆ క్రమంలోనే బదర్ యుద్ధం చోటు చేసుకున్నది. (సబీలుల్ హుదా, సంపుటి 4, పుట 17, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993) (ఫ్రాంగ్ సీరత్ పుట 201, ప్రచురణ జవార్ అకాడమీ కరాచి 2003)

బదర్ మొదటి యుద్ధం. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉ షైరహ్ యుద్ధ సన్నహాల నుండి మదీనాకు తిరిగి వచ్చి పూర్తిగా 10 రోజులు కూడ గడవక ముందే కుర్జ్బిన్ జాబిర్ రజి మదీనాలో ఉన్నటు వంటి కంచెలపై దాడి చేశాడు. విషయం తెలుసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని వెంబడించారు. ఈ క్రమంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జైద్ బిన్ హారిస్ రజిను మదీనాకు ఉపాధ్యక్షుడిగా నియమించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతడిని వెంబడించు క్రమంలో బదర్ సమీపంలోని సఫ్వాన్ పేరుగల ప్రాంతానికి చేరుకున్నారు. సఫ్వాన్ బదర్ ప్రాంతానికి సమీపంలో ఉన్న టువంటి ఒక లోతట్టు ప్రాంతం. కాని అప్పటికే కుర్జ్ బిన్ జాబిర్ చాలా వేగంగా మక్కాకు పారిపోయాడు. అందువలన అతడు హుజూర్ (స)కు దొరకలేదు. ఈ దాడిని బదర్ మొదటి యుద్ధంగా పేర్కొంటారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి మదీనాకు చేరుకున్నారు. (సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 412, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001) (అట్లస్ సీరత్ నబ్వీ సల్లల్లాహు అలైహి వసల్లం పుట 206, ప్రచురణ దారుస్సలాము రియాజ్ హిజ్రి 1424)

ఈ సన్నాహాన్ని బదర్ మొదటి యుద్ధంగా పేర్కొనడానికి గల కారణం ముసల్మానుల సైన్యం బదర్కు సమీపంలో ఉన్నటువంటి సఫ్వాన్ ప్రాంతం వరకు చేరుకున్నది. (సీరతుల్ హల్బియా, సంపుటి 2, పుట 177, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002) ఇలా సీరతుల్ హల్బియాలో పేర్కొనడం జరిగింది.

కుర్జ్ బిన్ జాబిర్ను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు వివరముగా ఇలా వ్రాసారు. వారు ఇలా పేర్కొన్నారు. " కుర్జ్ బిన్ జాబిర్ యొక్క ఈ దాడి ఒక సాధారణ, అజ్ఞానపరమైన దాడి కాకుండెను. ఖచ్చితముగా అతడు ఖురైష్ల పక్షం నుండి ముసల్మానులకు నష్టాన్ని కల్గించాలనే ఒక దృఢ సంకల్పంతో వచ్చినట్లు తెలుస్తుంది. మరొక విధముగా చెప్పదలచినచో అతడు ప్రత్యేకించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నష్టాన్ని కల్గించే ఉద్దేశంతోనే వచ్చినట్లు తెలుస్తుంది. కాని ముసల్మానులు చురుకుగా ఉండడం వలన ఏమి చేయాలో తోచక

కోపంతో ముసల్మానుల ఒంటెలను ఎత్తుకెళ్ళాడు. దీని ద్వారా మక్కాకు చెందిన ఖురైష్‌లు ముసల్మానులపై అకస్మిక దాడులు చేసి ముసల్మానులను నామరూపాలు లేకుండా చేయాలనే ఉద్దేశంతో ఉన్నారని తెలుస్తుంది. ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా ఈ దాడి జరుగుటకు పూర్వమే ముసల్మానులకు ఖడ్గంతో యుద్ధం చేయడానికి అనుమతి లభించింది. కావున వారు తమ ఆత్మ రక్షణ కోసం తమను తాము కాపాడుకోవడం కోసం ఈ క్రమంలో ఇలాంటి రక్షణ చర్యలు తీసుకోసాగారు. కాని ఈ దాడి వరకు ముసల్మానులు ఖురైష్‌లకు ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టాన్ని కల్గించలేదు. కాని కర్జ్ బిన్ జాబిర్ చేసిన దాడి వలన ముసల్మానులకు బాహ్యాముగానే నష్టం వాటిల్లింది. ఈ కోణంలో చూసినచో ఖురైష్‌ల చాలెంజ్‌ను ముసల్మానులు స్వీకరించిన తరువాత కూడ దాడులు మాత్రం మొదట అవిశ్వాసుల వైపు నుండే మొదలైనాయి. "

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ సాహెబ్జాదాహ్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 330, ఎడిషన్ 1996)

మరల అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజియల్లాహ్ తాలా అన్‌హు యుద్ధ సన్నహాం: ఈ యుద్ధ సన్నాహం కూడ మక్కా అతి సమీపంలో ఉన్నటు వంటి నఖ్లా లోతట్టు మైదానంలో జరిగింది. ఈ యుద్ధంను గూర్చి ఈ విధముగా పేర్కొనబడింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రజబ్ మాసంలో హజ్రత్ అబ్దుల్లా బిన్ హజష్ రజికు తోడుగా 8 మంది ముహాజిర్ అనుచరులను సాగనంపారు. వారిలో అన్సార్‌కు చెందిన ఒక్క అనుచరుడు కూడ లేడు. హుజూర్ (స) వారికి ఒక లేఖను వ్రాసి ఇస్తూ ఈ లేఖను రెండు రోజులు ప్రయాణం చేసిన తరువాత తెరిచి చూడండి. అందులో చేయబడిన సూచనలకు అనుగుణముగా నడుచుకోండి. మీలో ఏ ఒక్కరు కూడ ఇతర మిత్రులను తమతో రమ్మని బలవంతం చేయకండి అని ఆదేశించారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజి రెండు రోజులు ప్రయాణించిన తరువాత ఆ లేఖను తెరిచి చూశారు. అందులో ఈవిధముగా వ్రాసి ఉన్నది. "మీరు నా లేఖను తెరిచి చూసిన తరువాత మక్కా మరియు తాయిఫ్‌ల మధ్యలో ఉన్నటు వంటి నఖ్లా ప్రాంతానికి బయలుదేరండి. అక్కడికి చేరుకోని ఖురైష్‌ల కదలికలను గూర్చి ఎప్పటి కప్పుడు సమాచారంను అందించండి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజి ఈ లేఖను చదివిన తరువాత వినడం, ఆచరించడమే నాయొక్క ప్రథమ కర్తవ్యం అని అన్నారు. ఆపై తమ మిత్రులతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను నఖ్లా ప్రాంతానికి వెళ్ళమని ఆదేశించారు. అక్కడికి చేరుకోని ఖురైష్‌ల కదలికలను గూర్చి ఎప్పటికప్పుడు సమాచారంను అందించాలని ఆదేశించారు. అదే విధముగా మీలో ఎవరిని కూడ మీ ఇష్టానికి భిన్నముగా మిమ్ములను నాతో తీసుకవెళ్ళకూడదని ఆదేశించారు. కావున మీలో ఎవరైతే వీరమరణంను పొందాలని ఆశిస్తున్నారో వారు నాతో రండి. ఎవరైతే తిరిగి వెళ్ళాలని భావిస్తున్నారో వారు ఇక్కడి నుండి తిరిగి వెళ్ళండి. అని అన్నారు. అప్పుడు వారి మిత్ర అనుచరులు ఎవరు కూడ వెనుదిరిగి వెళ్ళుటకు అంగీకరించలేదు. అందరు నఖ్లా వైపు బయలు దేరినారు. మార్గ మధ్యలో హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి మరియు హజ్రత్ ఉత్బా బిన్ ఘజ్వాన్ రజిల ఒంటెలు తప్పిపోయాయి. వారు ఇరువురు ఆ ఒంటెలను వెదుకుతూ వెనకాలే ఉండిపోయారు. కాని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజి మిగిలిన అనుచరులు నఖ్లా ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడి నుండి ఖురైష్‌ల ఒక బృందం మక్కా వైపు వెళ్ళుచుండెను. వారు కిష్‌మిష్, చర్మం, మరియు ఖురైష్‌ల సామాగ్రిని తీసుకొని వెళ్ళుచున్నారు. ఆ బృందంలో అమర్ బిన్ హజ్రమీ కూడ ఉన్నాడు. మక్కాకు చెందిన ఈ ఖురైష్‌ల బృందం ముసల్మానులను చూసి భయభ్రాంతులకు గురైనది. ఇంతలోనే హజ్రత్ ఉకాషా బిన్ మిహ్‌సన్ రజి వారి ముందుకు వచ్చారు. వారు తమ తల వెంట్రుకలను తీయించుకున్నారు. కావున అవిశ్వాసులు వారిని చూసి సంతృప్తి చెంది, ఇక భయపడవలసిన అవసరం ఏమియు లేదు. వారు ఉమ్రాకు వెళ్ళుచున్నారు అని తమకు తాము ధైర్యాన్ని చెప్పుకున్నారు. ఈ క్రమంలో ముసల్మానులు సలహాలు సంప్రదింపులు చేసుకోసాగారు. ఈ రోజు రజబ్ మాసపు చివరి రోజు. ఒకవేళ మనం వీరితో పోరాడినచో ఇది పవిత్ర మాసం కావున పాపం తగులుతుంది. ఒకవేళ వీరిని వదిలి వేసినచో వీరు ఈ రోజు రాత్రియే మక్కా యొక్క పవిత్ర సరిహద్దులలోకి ప్రవేశించుతారు. ఇక మా చేతికి చిక్కరు. కావున అందరు కలిసి ఆ బృందంపై దాడి చేయడమే ఉత్తమమని నిర్ణయించుకున్నారు. ఈ వివరణ అనుచరుల ప్రస్తావనలో భాగంగా ఇంతకు ముందు కూడ ప్రస్తావించాను. హజ్రత్ వఖ్ది బిన్ అబ్దుల్లాహ్ తైమిమి రజి ఒక బాణాన్ని అమర్ బిన్ హజ్రమీకి వేయగా అతడు చనిపోయాడు. ఇద్దరు వ్యక్తులను ముసల్మానులు బంధించారు. మరొకరు పారిపోయాడు. ఆ తరువాత హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజి ఒంటెలను, ఈ ఇరువురు ఖైదీలను తీసుకొని మదీనాకు వచ్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజష్ రజి మదీనా చేరుకున్న తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంవారితో ఇలా అన్నారు. నేను మీకు ఇలాంటి ఆదేశాన్ని అనగా పవిత్రమైన మాసంలో యుద్ధం చేయమని ఇవ్వలేదు కదా?.ఆపై హుజూర్ (స) ఆ ఒంటెలను, మరియు ఇద్దరు ఖైదీలను అక్కడే బస చేయించారు. వారు తీసుకవచ్చిన ఏ వస్తువును కూడ స్వీకరించలేదు.

(సీరత్ ఇబ్నే హష్షామ్. పుట 412-414, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)

ధనమును దోచుకోవడమే ముసల్మానుల ఉద్దేశమని ఆరోపణలు చేయువారు తెలుసుకోవలసిందేమనగా ధనమును దోచుకోవడం ఉద్దేశము కాదు. లేనిచో హుజూర్ (స) వారిని మీరు మంచి పని చేశారు అని వారిని ప్రశంసించేవారు. కాని హుజూర్ (స) మీరు చాలా పెద్ద తప్పు పని చేశారు అని కోపాన్ని వ్యక్త పరిచారు.

" మరోవైపు ఖురైష్‌లు కూడ ముసల్మానులు పవిత్ర మాసం యొక్క గౌరవానికి భంగాన్ని కల్గించారు అని అల్లరులు చేయడం మొదలు పెట్టారు. ఏ వ్యక్తి అయితే మృతి చెందాడో అనగా అమర్ బిన్ హజ్రమీ ఒక సంపన్నుడు. పైగా ఉత్బా బిన్ రబీఅ సంపన్నుడి మిత్ర పక్షానికి చెందిన వాడు. అందుకే ఈ ఘటన ఖురైష్‌ల కోపానికి ఇంకా ఆజ్యం పోసింది. ప్రజలను రెచ్చగొట్టింది. ఫలితముగా వారు ఉత్సాహంతో, ఉద్రేకంతో మదీనాపై దాడులు చేయాలని అన్ని రకాల ఏర్పాట్లు ప్రారంభించారు. ఈ క్రమంలోనే బదర్ యుద్ధం...... ఖురైష్‌ల ఈ ఏర్పాట్లు మరియు శత్రుత్వం వలనే అని చెప్పవచ్చును. మొత్తానికి ఈ ఘటన తరువాత అటు ముసల్మానులు మరియు ఇటు మక్కా చాలా వరకు గుసగుసలాడు కున్నారు. చివరికి ఈ సూక్తి అవతరించింది. అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపాడు.

۔اَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔يَسْـَٔلُوْنَكَ عَنِ
الشَّهْرِ الْحَرَامِ قِتَالٍ فِيْهِ ؕ قُلْ قِتَالٌ فِيْهِ كَبِيْرٌ ؕ وَصَدٌّ عَنْ سَبِيْلِ اللّٰهِ وَكُفْرٌۢ بِهٖ وَالْمَسْجِدِ الْحَرَامِ ۗ
وَاِخْرَاجُ اَهْلِهٖ مِنْهُ اَكْبَرُ عِنْدَ اللّٰهِ ۚ وَالْفِتْنَةُ اَكْبَرُ مِنَ الْقَتْلِ ؕ وَلَا يَزَالُوْنَ يُقَاتِلُوْنَكُمْ حَتّٰى
يَرُدُّوْكُمْ عَنْ دِيْنِكُمْ اِنِ اسْتَطَاعُوْا (البقرة:218)

అనగా :పవిత్ర మాసము నందు యుద్ధమును గూర్చి నిన్ను వారడుగుదురు. (వారితో) నీవు ఇట్లనుము. దానిలో యుద్ధము చేయుట మహా పాపము. కాని అల్లాహ్ మార్గము నుండి ఆపుట, అతనిని నిరాకరించుట, పవిత్ర మస్జిద్ నుండి ఆపుట, అర్హత గలవారిని ఆచట నుండి వెడల గొట్టుట అల్లాహ్ దృష్టిలో దీని కంటే మహాపాపము. పీడనము వాననము కంటే నికృష్టము. వారికి శక్తి వున్నచో మీరు మీ ధర్మము నుండి వెను దిరుగునంత వరకు వారు యుద్ధమును ఆపరు.

మొత్తానికి అల్లాహ్ తాలా వాస్తవము తెలుసు. అనగా ఈ అవిశ్వాసులు ముసల్మానులను తమ ధర్మమును వీడునట్లు చేయుటకు అన్ని రకాలుగా ప్రయత్నించెదరు. అందుకే ఈ జరిగిన ఘటన విషయంలో అల్లాహ్ తాలా ఎలాంటి కోపాన్ని ప్రదర్శించలేదు.

కావున చరిత్రను చూసినచో మనకు తెలియునదేమనగా, ఇస్లాంకు వ్యతిరేకముగా ఖురైష్‌ల నాయకులు తమ రక్తపాత చర్యలను ఈ పవిత్ర మాసాలలో కూడ కొనసాగించేవారు. ఒక విధముగా చెప్పదలచినచో వారు ఈ పవిత్ర మాసాలలో నిర్వహించబడే సమావేశాలు, ప్రయాణాల నుండి కూడ ప్రయోజనాన్ని పొందుటకు ప్రయత్నించేవారు. అనగా వికృత చేష్టలు చేస్తూ అల్లరులు అలజడులు సృష్టించేవారు. పైగా నిస్సిగ్గుగా తాము చేసిన తప్పులను కప్పి పుచ్చుకోవడానికి, మనస్సును శాంతింప జేసుకోవడానికి ఆయా పవిత్ర మాసపు రోజులను వెనుకకు ,ముందుకు జరిపేవారు. ఆ చర్యను వారు నసీఅ అని పేరుతో పిలుచుకునేవారు. ..... మొత్తానికి ఈ సమాధానం వలన ముసల్మానులు సంతృప్తి చెందగానే అటు ఖురైష్‌లు కూడ మౌనంగా ఉండిపోయారు. " దైవవాణి అవతరించిన విషయం వారికి కూడ తెలిసి పోయింది. " ఆ సమయంలో నే వారి మనుషులు ఖైది చేయబడిన వారిని విడిపించు కొనుటకు మధీనాకు చేరుకున్నారు. కాని అప్పటి వరకు సఅద్ బిన్ అబీ వకాస్ మరియు ఉత్బా విన్ రబిఅ ఇంకా మదీనాకు చేరుకోలేదు కావున వారిని గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా చింతించ సాగారు. ఒకవేళ వారు ఖురైష్‌ల చేతికి చిక్కినచో వారిని ఖురైష్‌లు ప్రాణాలతో వదిలి వేయరు. కావున హుజూర్ (స) వారివురు మదీనాకు క్షేమముగా తిరిగి వచ్చేంత వరకు ఖైదీలను విడిచి పెట్టుటకు సుముఖతను చూపలేదు. అందుకే నా మనుషులు క్షేమముగా మదీనాకు తిరిగి వచ్చిన తరువాతనే నేను మీ వారిని వదిలి వేస్తాను అని అన్నారు. అలా ఆ ఇరువురు అనుచరులు మదీనాకు చేరుకున్న తరువాతనే ఖురైష్‌ల నుండి పరిహారంను తీసుకొని ఆ ఖైదీలను విడిచి పెట్టారు. "

(సీరతు ఖాతమున్నబియ్యీన్ (స) సాహెబ్జాదహ్ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 332-334)

బదర్ పెద్ద యుద్ధం. ఖుర్‌ఆన్ కరీం ఈ యుద్ధాన్ని యౌముల్ ఫుర్ఖాన్ అని కూడ నామకరణం చేసింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహు

తాలా అన్ హు ఇలా తెలిపారు. " హజ్రత్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఫుర్ఖాన్ బదర్ యుద్ధ రోజు. ఆ రోజు వ్యతిరేకులలో గొప్ప గొప్ప నాయకులు ఈ యుద్ధంలో మృతి చెందారు. ముసల్మానులకు ఘన విజయం లభించింది. "

(హఖాయికుల్ ఫుర్ఖాన్, సంపుటి 3, పుట 235)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి మరొక చోట ఫుర్ఖాన్ అనే పదానికి అర్థాన్ని తెల్పుచూ ఇలా పేర్కొన్నారు. " ఖుర్ఆన్ ద్వారా నాకు తెలిసిన ఫుర్ఖాన్ అర్థమేమనగా శత్రువులు బలం నాశనమైపోయిన రోజును ఫుర్ఖాన్ అని అంటారు. అలా బదర్ యుద్ధంలో జరిగింది. "

(హఖాయికుల్ ఫుర్ఖాన్ సంపుటి 1, పుట 306)

ఈ యుద్ధాన్ని బదరుస్సానియా, బదరుల్ కుబ్రా, బదరుల్ ఉజమ్మా బదరుల్ ఖితాల్ అని కూడ పిలుస్తారు.

(సీరుతల్ హల్బియా సంపుటి 2, పుట 197, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002) (తారీఖ్ ఇబ్నే ఖుల్దాన్ భాగం 2, పుట 426, దారుల్ ఫికర్ బెహ్రూత్ 2000)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అబూసుఫ్యాన్ ఖురైష్‌ల వ్యాపార బృందాన్ని తీసుకొని సిరియా నుండి తిరిగి వస్తున్న సమాచారం తెలిసింది. ఆ బృందంలో 1000 ఒంటెలు ఉన్నాయి. ఆ ఒంటెలపై ఖురైష్‌ల చాలా పెద్ద వ్యాపార సామాగ్రి ఉన్నది. ఒకవేళ ఎవరి వద్దనైన ఒక మిస్ఖాల్ అనగా నాలుగు, ఐదు గ్రాములకు సమానమైన బంగారం ఉన్నకూడ వారు ఆ బంగారమును, లేదా అందుకు సమానమైన ధనమును కూడ వ్యాపారంలో వెచ్చించారు. ఆ వ్యాపార బృందం వద్ద చాలా పెద్ద మొత్తంలో ధనం ఉన్నట్లు కూడ చెప్పుకోవడం జరిగింది. ఈ బృందంలో 30 నుండి 40 మంది మరొక కథనము ప్రకారం 70 మంది వరకు ఉన్నట్లుగా పేర్కొనడం జరిగింది. ఈ వ్యాపార బృందంను అడ్డుకోవడం కోసమే గతంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి బయలుదేరి, ఉష్టైర ప్రాంతం వరకు చేరుకున్నారు. కాని అప్పటికే ఈ వ్యాపార బృందం సిరియాకు చేరుకున్నది. ఈ యుద్ధం కోసం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 2వ సంవత్సరం జుమాదిల్ ఊలా లేదా జుమాదిల్ ఆఖిర్ మాసములో బయలు దేరినారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ వ్యాపార బృందం తిరిగి వస్తున్న సమాచారాన్ని తెలుసుకొని ముసల్మానులను కూడ తమతో రమ్మని పిలుపు నిచ్చారు. ఈ క్రమంలో ఇలా అన్నారు. ఫలాన బృందం ఖురైష్‌ల వ్యాపార బృందం. అందులో ఖురైష్‌ల సంపద మొత్తం ఉన్నది. కావున మీరు బయలు దేరండి. బహుశా అల్లాహ్ తాలా మీకు యుద్ధ సంపదను అనుగ్రహించవచ్చును.

(సబీలుల్ హుదా, సంపుటి 4, పుట 30, అనువాదం మౌలాన ఉబైదుర్రహ్మాన్ మక్తబ రహ్మానియ లాహోర్) (అర్రహీఖుల్ మఖ్తూమ్ ఉర్దూ, పుట 272, అల్ మక్తబతుల్ సలఫియతు లాహోర్ 2000)

కొందరు ఆరోపణలు చేయడానికి అవకాశాలను వెదుకుతుంటారు. లేదా తక్కువ అవగాహన వలన కూడ ఆరోపణలు చేస్తుంటారు. అనగా ముసల్మానులు మదీనాకు వలస వెళ్ళిన తరువాత దోపిడిలు, దొంగతనాలు చేయడం ప్రారంభించారని ఆరోపణలు చేస్తుంటారు. అందుకు ఉదాహరణగా ఈ వ్యాపార బృందాన్నే ప్రవేశ పెట్టుతారు. నిజానికి ఇది పూర్తి అజ్ఞానం. మూర్ఖత్వం. ఆ కాలపు యుద్ధ విధానాల పట్ల అవగాహన లేకపోవడాన్ని సూచిస్తుంది. ఎందుకనగా ఖురైష్‌ల ఈ వ్యాపార బృందంను అడ్డుకోవడం ఎలాంటి ఆరోపణకు అస్కారమే లేదు. ఈ క్రమంలోనే హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఈ ఘటనను గూర్చి ఇలా వివరముగా వ్రాసారు. "బృందాన్ని అడ్డుకోవడానికి వెళ్ళడం ఏ మాత్రం తప్పు కాదు. ఎందుకనగా ముసల్మానులు ఏ బృందాన్ని అడ్డుకోవడానికి వెళ్ళినారో ఆ బృందం ఒక ప్రత్యేకమైన బృందం. ఆ బృందంలో ఖురైష్‌లకు చెందిన స్త్రీలు, పురుషులు కూడ వ్యాపారంలో తమ వంతు భాగాన్ని పంచుకున్నారు. దీని ద్వారనే తెలియునదేమనగా ఖురైష్‌ల నాయకులు ఈ వ్యాపారంలో వచ్చిన లాభం మొత్తాన్ని ముసల్మానులకు వ్యతిరేకముగా యుద్ధంలో ఖర్చు చేయుటకు సంకల్పించుకున్నారు. కావున చరిత్రను చూసినా కూడ మనకు ఈ విషయం అర్థమవుతుంది. ఈ లాభాన్నే ఉహద్ యుద్ధం కోసం ఖర్చు చేసిన ఆధారాలున్నాయి. కావున ఈ వ్యాపార బృందాన్ని అడ్డుకోవడం యుద్ధంలోని ఒక విధానమే. ముఖ్య భాగం కూడ. రెండవ విషయమేమనగా ఖురైష్‌ల బృందాన్ని ఎందుకు అడ్డుకోవాలనగా ఆయా వ్యాపార బృందాలు ఆయుధాలను ధరించి ప్రయాణించేవారు. పైగా మదీనాకు చాలా దగ్గరి నుండి ప్రయాణించేవారు. వారి వలన ముసల్మానులకు ఎల్లప్పుడు ఆపదయే కనిపించు చుండెను. అందువలన ఈ ఆపదను తప్పించుటకు కూడ ఈ మార్గమును ఎంచుకోవలసి యుండెను. మూడవ విషయమేమనగా, ఈ వ్యాపార బృందం ఏయే ప్రాంతాల మీదిగా ప్రయాణించిన ఆయా ప్రాంతాల ప్రజలను ముసల్మానులకు వ్యతిరేకముగా రెచ్చగొట్టేవారు. అందువలన ముసల్మానుల పరిస్థితులు చాలా భయంకరముగా ఉండేవి. కావున వారి మార్గాన్ని అడ్డుకోవడం వారి కార్యకలాపాలను అడ్డుకోవడం మరియు తమను తాము రక్షించుకోవడమే అవుతుంది. ఇక నాలుగవ విషయానికి వచ్చినచో ఖురైష్‌ల ఆధాయం ఎక్కువగా వ్యాపారంపైనే ఆధారపడి ఉండేది. కావున ఆయా బృందాలను అడ్డుకున్నచో వారి ఆర్థిక స్థితి మందగించును, ఫలితముగా దుష్ట ఖురైషులకు కూడ బుద్ధి వచ్చేది. ఆలా వారిని యుద్ధం నుండి దూరం చేసి వారిని సంధి కుదుర్చుకొనుటకు, శాంతిని స్థాపించుటకు ఇదొక ఉత్తమ మార్గం. " నేడు కూడ యుద్ధ కార్యకలాపాలను అడ్డుకోవడానికి కొన్ని దేశాలు కొన్ని నిబంధనలను విధిస్తుంది. ఆ నిబంధనలు కూడ చాల తప్పుడుగా ఉంటాయి. కావున వారు కూడ ఇలాంటి నిబంధనలు విధించు నట్టి ఒక చర్యనే తీసుకున్నారు. "ఇక అసలు విషయానికి వచ్చినచో వ్యాపార బృందాలను అడ్డుకునేది కేవలం దోచుకోవడం, దొంగిలించడం కోసము ఏ మాత్రం కాదు. ఖుర్ఆన్ షరీఫ్ కూడ ఈ విషయాన్ని ఎంతో స్పష్టముగా తెల్పింది. ముసల్మానులు వ్యాపార బృందాన్ని వారి వద్ద ఉన్న ధనం కోసం అడ్డుకోవడానికి వెళ్ళలేదు. వారిని ఎదురించుటలో తక్కువ శక్తి, తక్కువ బలాన్ని ఉపయోగించునట్లుగా చేసుకోవడం కోసం."

(సీరతు ఖాతమున్నబియ్యీన్ (స), పుట 343-344, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి, ఎడిషన్ 1996).

మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలలైహి వసల్లం ఆ వ్యాపార బృందాన్ని అడ్డుకోవడం కోసం తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి మరియు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి ఇద్దరు అనుచరులను వారి సమాచారాన్ని తెలుసుకొని రమ్మని పంపారు. వారు ఇరువురు ఆ వ్యాపార బృందంను గూర్చి సమాచారంను సేకరించి తిరిగి మదీనా చేరుకునే సమయానికి ముందే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ వైపు బయలు దేరినారు. కావున వీరు ఇరువురు కూడ బదర్ వైపు ప్రయాణించారు. కాని వారు వెళ్ళుచుండగా మార్గమధ్యలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్‌లో యుద్ధం చేసి తిరిగి మదీనా వస్తున్న సమయంలో ఎదురైనారు. అందుకే ఈ ఇరువురు అనుచరులు బదర్ యుద్ధంలో పాల్గొనలేక పోయారు. అయినా కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి కూడ యుద్ధ సంపదను ఇచ్చారు.

(అస్సిరాతుల్ హల్బియా సంపుటి 2, పుట 203, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)

మరోవైపు అబూసుఫ్యాన్ తన గూడాచారుల ద్వారా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను తీసుకొని వ్యాపార బృందాన్ని అడ్డుకోవడానికి వస్తున్న విషయం తెలిసింది. మరొక కథనములో ఈ విధముగా కూడ గలదు. అబూ సుఫ్యాన్‌కు ఒక వ్యక్తి కలిసాడు. అతడు అబూ సుఫ్యాన్‌తో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మొదటి నుండి ఈ వ్యాపార బృందాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్న విషయాన్ని గూర్చి చెప్పాడు. అంతేగాకుండా ఈ వ్యాపార బృందం తిరిగి వచ్చేంత వరకు ఎదురు చూస్తున్నట్లు కూడ చెప్పాడు.

ఈ వార్తను వినగానే అబూ సుఫ్యాన్ చాలా భయభ్రాంతులకు గురైనాడు. అతడు వెంటనే జమ్‌జమ్ బిన్ అమర్ వ ఘిఫ్ఫారి అనే ఒక వ్యక్తికి కొంత నగదు ఇచ్చి మక్కా వైపు సాగనంపాడు. అదే విధముగా అతనితో నీవు మక్కాకు వెళ్ళి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో కలిసి మీ వ్యాపార బృందాన్ని అడ్డుకోవడానికి బయలుదేరినాడు అని చెప్పుము అని అన్నాడు.

కావున జమ్‌జమ్ చాలా వేగంగా మక్కాకు బయలు దేరినాడు.

(సీరతుల్ హల్బియా సంపుటి 2, పుట 197, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)

అబూసుఫ్యాన్ రాయబారి మక్కాకు చేరుకునేసరికి అరబ్ సాంప్రదాయం ప్రకారం చాలా భయంకరమైన రూపురేఖలతో గట్టి గట్టిగా అరుస్తూ ఓ మక్కా! ప్రజలారా! మీ వ్యాపార బృందంపై ముహమ్మద్ (స) మరియు వారి అనుచరులు దాడి చేయుటకు బయలుదేరినారు. కావున మీరు కూడ రండి, మీ వారిని కాపాడుకోండి అని ప్రకటించాడు. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పుట 350, ఎడిషన్ 1996)

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

మరోవైపు అబూ సుఫ్యాన్ ఎంతో తెలివిగా సమాచారంను సేకరిస్తూ ముసల్మానుల నుండి తమను తాము కాపాడుకుంటూ ప్రయాణించసాగాడు. అలా అతడు బదర్ చెలిమ వరకు చేరుకోని అతడు అక్కడ ఉన్న ఒక వ్యక్తిని చుట్టు ప్రక్కల మీకు ఎవరైనా కనిపించారా? అని అడిగాడు. అందుకు అతడు ఇక్కడికి ఇద్దరు వ్యక్తులు వచ్చారు. ఆ మట్టి దిబ్బల సమీపంలో తమ ఒంటెలను కూర్చోబెట్టారు. ఆపై మంచినీటిని తీసుకొని వెళ్ళిపోయారు అని చెప్పాడు. అందుకు అబూసుఫ్యాన్ ఒంటెలు కూర్చోబెట్టిన చోటుకు వెళ్ళి వాటి పేడను చూశాడు. ఆ పేడను పట్టుకొని కదిలించి చూడగా అందులో ఖర్జూరపు గింజలు ఉన్నాయి. వాటిని చూసి ఇది యస్రబ్ వారి థాన అని, మదీనా వారు ఇక్కడే ఎక్కడో చుట్టు ప్రక్కల ఉన్నారని గ్రహించాడు. కావున అతడు వేగంగా తమ వ్యాపార బృందం వద్దకు వెళ్ళి తమ మిత్రులను సాధారణ మార్గంలో కాకుండా సముద్రపు మార్గం ద్వారా ప్రయాణిస్తూ, బదర్ ప్రాంతానికి రాకుండానే వేగంగా మక్కా వైపు బయలు దేరినాడు.

(అర్రహీఖుల్ మఖ్తూమ్ (అనువాదం) పుట 282-283, మక్తతబతల్ సలఫతియ లాహోర్ 2000)

ఈ క్రమంలో ఆతిక బిన్త్ అబ్దుల్ ముత్తలిబ్ ఒక అద్భుత కలను గూర్చి ప్రస్తావించడం జరుగుతుంది. ఆ కల కూడ సత్యమైనది. ఆ కల ఇలా గలదు. ఆతిక బిన్త్ అబ్దుల్ ముత్తలిబ్ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మేనత్త. మరియు విశ్వాసుల తల్లి అయినా హజ్రత్ ఉమ్మే సల్మా రజి గారి తల్లి. వారు ఇస్లాంను స్వీకరించిన విషయంను గూర్చి రెండు రకాల కథనాలు గలవు. కొందరి దృష్టిలో వారు ఇస్లాంను స్వీకరించారు. కాని అధికుల దృష్టిలో మాత్రం వారు ఇస్లాంను స్వీకరించలేదని గలదు. మొత్తానికి వారు అబూ సుఫ్యాన్ రాయబారి మక్కాకు చేరుకోవడానికి 3 రోజుల ముందుఒక కలను చూశారు. ఆ కల వారిని భయభ్రాంతులకు గురి చేసింది. వారు తన సోదరుడైన అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్‌ను పిలిపించి ఇలా అన్నారు. ఓ సోదరుడా! దేవుని ప్రమాణం నేను ఈ రోజు ఒక కలను చూశాను. ఆ కల నన్ను చాలా భయ భ్రాంతులకు గురి చేసింది. మీ జాతి ప్రజలకు ఏదో కీడు, నష్టం జరుగబోతుందని నేను భావిస్తున్నాను. నేను నీకు చెబుతున్న ఈ రహస్యాన్ని గోప్యంగానే ఉండనివ్వుము. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆతిక అబ్బాస్‌తో ఇలా అన్నారు. ఎప్పటి వరకైతే నీవు నాతో నేను చెప్పే విషయాన్ని ఇతరులకు చెప్పను అని ప్రమాణం చేయవో అప్పటి వరకు నేను నీకు ఈ విషయాన్ని చెప్పను అని అన్నారు. ఎందుకనగా ఒకవేళ మక్కాకు చెందిన ఖురైష్‌లకు ఈ విషయం తెలిసినచో మనలను ఇబ్బందులకు గురి చేస్తారు. మన గురించి చెడుగా మాట్లాడుకుంటారు. అందుకు అబ్బాస్ రజి వారితో వాగ్దానం చేశారు. మొత్తానికి హత్రజ్ఁ అబ్బాస్ రజి నీవు కలలో ఏమి చూశావు? అని అడిగారు. అందుకు ఆతిక తన కలను గూర్చి వివరించింది. ఒక వ్యక్తి ఒంటెపై ప్రయాణిస్తూ వచ్చాడు. అబ్తా మైదానంలో నిలబడ్డాడు. మక్కా మరియు మనా మధ్యలో ఉన్న ప్రాంతాన్ని అబ్తా అని పిలుస్తారు. ఇది మనాకు చాలా దగ్గరిలో ఉన్నది. ఆ తరువాత అతడు గట్టిగట్టిగా అరుస్తున్నాడు. ఓ ప్రజలారా! 3 రోజుల వ్యవధిలో మీరు మీ యుద్ధ ప్రాంతానికి చేరుకోండి. అతిక మరల ఇలా తెలిపారు. ప్రజలు అతని వద్ద గుమికూడారు. ఆ తరువాత అతడు మస్జిద్‌లో అనగా ఖాన కాబాలోకి వచ్చాడు. ప్రజలు కూడ అతని వెనకాలే వస్తున్నారు. ప్రజలు అతని చుట్టూ గుమికూడిన సమయంలో అతని ఒంటె అతనిని తీసుకొని ఖాబ గృహంపైన నిలబడింది. ఆ తరువాత అతడు మరల గట్టిగట్టిగా అరుస్తూ ఇలా పిలిచాడు. ఓ ప్రజలారా! 3 రోజుల వ్యవధిలో మీరు మీ యుద్ధ ప్రాంతానికి చేరుకోండి. ఆ తరువాత అతని ఒంటె అతనిని అబూ ఖుబైస్ పర్వతపు పైకి తీసుకవెళ్ళింది. అబూ ఖుబైస్ పర్వతపును గూర్చి ఇలా లిఖించబడింది. అది మక్కాకు తూర్పు దిక్కున ఉన్నటు వంటి ప్రముఖ పర్వతము. అక్కడి నుండి కూడ అతడు ఈ విధముగానే గట్టి గట్టిగా అరుస్తున్నాడు. ఆ తరువాత అతడు ఒక రాయిని ఆ కొండ నుండి క్రిందికి త్రోసివేశాడు. క్రిందికి చేరడంతోనే ఆ రాయి ముక్కలు ముక్కలు అయింది. ఆ ముక్కలు మక్కాలోని ఏ ఒక్కరి ఇంటిని వదలకుండా ప్రతి ఒక్కరి ఇంట్లోకి వెళ్ళిపోయాయి.

ఈ కలను విన్న తరువాత ఁహజ్రత్ అబ్బాస్ రజి అతికతో ఇలా అన్నారు. దేవుని ప్రమాణం. ఇది చాలా ప్రాధాన్యత గల కల. నీవు కూడ ఈ కలను గూర్చి ఎవరికి చెప్పకుము. ఈ విషయాన్ని గోప్యముగానే దాచిపెట్టుము. ఆ తరువాత హజ్రత్ అబ్బాస్ రజి ఆతిక ఇంటి నుండి బయలుదేరి మార్గ మధ్యలో ఉన్నటు వంటి వలీద్ బిన్ ఉత్బాను కలిసారు. ఇతడు హజ్రత్ అబ్బాస్ రజి మిత్రుడు. హజ్రత్ అబ్బాస్ రజి తన సోదరితో నీవు ఈ కలను ఎవరికి చెప్పకుము అని అన్నారు. కాని స్వయముగా వలీద్ ఆ కలను గూర్చిచెప్పాడు. మరల హఎఁజ్రత్ అబ్బాస్ రజి వలీద్‌తో కూడ ఈ కలను ఎవరికి చెప్పకుము అని అన్నాడు. కాని ఒకసారి ఏదో విషయం వచ్చినప్పుడు వలీద్ తన తండ్రికి ఈ కలను గూర్చి వివరించాడు. అలా ఈ కలను గూర్చి విషయం మక్కా మొత్తం వ్యాపించింది. ఎక్కడ ఇద్దరు వ్యక్తులు ఉన్నా కూడ వారు ఈ కలను గూర్చియే మాట్లాడుకునేవారు. అబ్బాస్ రజి ఇలా తెలిపారు. తదుపరి రోజు నేను ఖాన కాబా చుట్టు ప్రదక్షణలు చేస్తుండగా అక్కడికి అబూ జహల్ మరి కొందరు ఖురైష్‌లతో కలిసి కూర్చున్నాడు. నన్ను చూసి ఇలా అన్నాడు. ఓ అబుల్ ఫజల్! ఇది హజ్రత్ అబ్బాస్ రజి మారు పేరు. ప్రదక్షణలు పూర్తి చేసిన తరువాత నన్ను కలిసి వెళ్ళుము. హజ్రత్ అబ్బాస్ రజి ఇలా తెలిపారు. నేను ప్రదక్షణలు పూర్తి చేసుకున్న తరువాత అతని వద్దకు వెళ్ళాను. అబూ జహల్ నాతో ఇలా అన్నాడు. ఓ అబ్దుల్ ముత్తలిబ్ కుమారుడా! మీలో మహిళ ప్రకవ్త ఎక్కడి నుండి అవతరించింది?.

అందుకు నేను ఏమి అంటున్నారు? అని అడిగాను. అందుకు అతడు మీ పురుషులలో ఒకరు ప్రవక్తుత్వ వాగ్దానం చేశారు. అనగా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి తెలిపారు. ఇప్పుడు మీ మహిళలలో కూడ ప్రవక్తుత్వ వాగ్దానాలు చేస్తున్నారా? ఆతిక ఎలాంటి కలను చూసింది? అని అడిగాడు. అందుకు హజ్రత్ అబ్బాస్ రజి ఆమే ఎ కలను చూసింది? అని తెలియనట్లుగా అడిగారు. అప్పుడు అబూ జహల్ ఇలా అన్నాడు. ఆతిక ఒక కలను చూసిందటా!. అందులో ఒక వ్యక్తి ఒంటెపై వచ్చి ఇలా అరిచాడటా!. ఆ తపై ఒక రాయిని ఆ గుట్టపై నుండి క్రిందికి పడవేయగా అది ముక్కలు ముక్కలు అయినట్లుగా ... అలా కలను మొత్తాన్ని వినిపించాడు. ఆ తరువాత అబూ జహల్ మరల ఇలా అన్నాడు. 3 రోజుల వరకు ఎదురు చూస్తాము. ఒకవేళ కలలో చూసినట్లుగా జరిగినచో పర్వాలేదు. లేనిచో అరబ్ మొత్తంలో మీరందరు అందరి కంటే ఎక్కువ అబద్ధం ఆడేవారు అని ఒక లేఖను వ్రాసి ఖాన కాబాకు అతికించి వేస్తాము అని అన్నాడు. హజ్రత్ అబ్బాస్ రజి ఇలా తెలిపారు. దేవుని ప్రమాణం! ఏమి చేయాలో తోచక నేను ఆ కలను ఖండించాను. అతనితో నేను ఆతిక ఎలాంటి కలను చూడలేదు అని అన్నాను. ఆతిక కల చూసిన విషయాన్ని నేను ఖండించాను. ఆ తరువాత నేను అక్కడి నుండి ఇంటికి వెళ్ళిపోయాను. ఆ రోజు సాయంత్రం అబ్దుల్ ముత్తలిబ్ వంశానికి చెందిన మహిళలందరు మా ఇంటికి వచ్చారు. నాతో ఇలా అన్నారు. గతంలో ఆ దుష్టుడు మీ పురుషుల పైన ఆరోపణలు చేశాడు. అయినా కూడ మీరు ఆ ఆరోపణలను భరించారు. ఇప్పుడు అతడు మీ మహిళలపై ఆరోపణలు చేస్తున్నాడు. మీరు మౌనంగా వింటు కూర్చున్నారా? అతనికి ఎందుకు సమాధానం ఇవ్వలేదు. నీ పౌరుషం ఎక్కడ చచ్చింది?. అని నిలదీశారు. అదే విధముగా ఆ వంశానికి చెందిన మహిళా మూర్తులు వారిలో ఆవేశాన్ని నింపారు. అబ్బాస్ రజి ఇలా తెలిపారు. నేను ఇలా అన్నాను. దేవుని ప్రమాణం! నేను కూడ అలాగే చేశాను. నాదృష్టిలో ఇంతకు మించిన పెద్ద నేరము మరొకటి లేదు. అల్లాహ్ ప్రమాణం! నేను అతని వద్దకు వెళ్ళుతాను. ఒకవేళ అతడు మరల నాతో ఈ విషయంను గూర్చి ఏమైన అన్నచో నేను అతనికి బుద్ధి చెప్పి మీ వైపు నుండి ప్రతీకారం తీర్చుకుంటాను.

హజ్రత్ అబ్బాస్ రజి ఇలా తెలిపారు. ఆతిక కల చూసిన 3వ రోజు ఉదయం నేను ఇంటి నుండి బయటికి వెళ్ళాను. చాలా కోపంగా ఉన్నాను. నిన్న నా నుండి జరిగిన తప్పిదానికి ఈ రోజు ప్రతీకారంను తీర్చుకోవాలని భావించాను. ఈ క్రమంలోనేను మస్జిద్‌లోకి ప్రవేశించాను. అబూ జహల్‌ను చూశాను. అతడు చాలా చురుకుగా, తగాద పెట్టుకునే స్వభావం గలవాడు. దేవుని ప్రమాణం ! నేను అతని వైపు అడుగు వేస్తున్నాను. ఒకవేళ అతడు నిన్న మాట్లాడినట్లుగా మాట్లాడినచో అతని పని చెప్పాలని అనుకుంటు వెళ్ళుచున్నాను. నేను మనస్సులో అతనిపై అల్లాహ్ శాపం అని అనుకుంటూ వెళ్ళుచున్నాను. ఇంతలోనే అతడు భయంతో పరుగెత్తుకుంటూ

**అహ్‌దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671)

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

**అహ్‌దీస్ బోధనలు**

**“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

రావడం ను చూశాను. ఎక్కడ నేను అతనిని తిడుతానో అని చూస్తున్నాడు. కాని వాస్తవం ఏమిటనగా, అతడు జమ్‌జమ్ బిన్ అమర్ ఘిఫారి గట్టిగట్టిగా అరుస్తున్న పిలుపులను విన్నాడు. కాని ఆ అరుపులు పిలుపులు నాకు వినిపించలేదు. అతడు అనగా జమ్ జమ్ బిన్ అమర్ ఘిఫ్ఫారి ఆ లోతట్టు ప్రాంతంలో తన ఒంటెపై నిలబడి అరుస్తున్నాడు. అతడు తన ఒంటె ముక్కును, చెవులను కోసివేశాడు. దాని మీద ఉన్న ఆసనం క్రిందికి మీదికి చేసి తన చొక్కాను చింపుకొని గట్టి గట్టిగా అరుస్తున్నాడు వ్యాపార బృందం! వ్యాపార బృందం!. అనగా మీ వ్యాపార బృందాన్ని కాపాడుకోండి. ఆ బృందంలోనే మీ వ్యాపారం, సామాగ్రి అన్ని ఉన్నాయి. వాటిపై దాడి చేయడానికి ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి మిత్రులు సిద్ధమైనారు. మీరు సమయానికి చేరుకుంటారా? లేదా? అనే అనుమానం కూడ నాకు ఉన్నది. అనగా ఎంత త్వరగా చేరుకోగలిగితే అంత త్వరగా చేరుకొనుము. మీరు వారికి సహాయం అందించగలరా? లేదా నాకు అర్థం కావడం లేదు. మొత్తానికి అబ్బాస్ ఇలా తెలిపారు. ఆ నూతన ఘటన నన్ను మరియు అతనిని ఎంతగా ఆలోచింప జేసిందనగా మాకు గత ఏ విషయాలు కూడ గుర్తుకు రాలేదు.

(సీరతున్నబవియ్యతు, లి ఇబ్నే హష్షామ్, పుట 416-417, ఘజ్వా బదరుల్ కుబ్రా, జికర్ రోఅయా ఆతిక బిన్త్ అబ్దుల్ ముత్తలిబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001) (సీరతుల్ హల్బియ , సంపుటి 2, పుట 198, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2002) ( కితాబుల్ మఘాజి లిల్ వఖ్ది, భాగం 1, పుట 30 ప్రచురణ ఆలముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1984c) (అల్ అసబతు సంపుటి 8, పుట 229, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995) (ఉసదుల్ ఘాబా సంపుటి 7, పుట 183, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2016) (ముఅజముల్ బల్దాన్ సంపుటి 1, పుట 95, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ ) ప్రాంగ్ సీరత్ పుట 230, ప్రచురణ జవార్ అకాడమీ కరాచి 2003)

మరల ఇలా లిఖించబడి యున్నది. మక్కాకు చెందిన ఖురైష్‌లు జమ్‌జమ్ అరుపులను వినగానే చాలా ఆగ్రహావేశాలకు గురైనారు. ప్రజలను యుద్ధం కోసం సిద్ధం చేయసాగారు. వారు ఇలా అనుకోసాగారు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులు ఇదేమైన ఇబ్నే హజరమికి చెందిన వ్యాపార బృందం అని అనుకుంటున్నారా? అలా ఎన్నడు కాదు. దేవుని ప్రమాణం! ఈ బృందం అలాంటి కాదని వారు తప్పకుండా తెలుసుకుంటారు.

అమర్ బిన్ హజ్రమి యొక్క బృందంను గూర్చి మరియు ముసల్మానుల చేతిలో వారి మరణంను గూర్చిన ప్రస్తావన అబ్దుల్లాహ్ బిన్ హజష్ యుద్ధ సన్నహాల క్రమంలో తెలిపాను. ఇంతకు ముందు కూడ నేను తెలిపాను. ఆ పోరాటంలో ముసల్మానులు చాలా సులువుగా హజ్రమీని హతమార్చారు. అతని సంపద, సామాగ్రిని వశపర్చుకున్నారు. మొత్తానికి మక్కా ఖురైష్‌లు యుద్ధానికి సిద్ధమైనారు. ప్రతి ఒక్కరు యుద్ధం కోసం స్వయముగా బయలుదేరసాగారు. లేదా తమకు బదులుగా మరొకరిని పంపిస్తూ వారి ఖర్చులను భరించుటకు ముందుకు వచ్చేవారు. వారిలో ఒక నాయకుడు వారితో ఇలా అన్నాడు. మీరు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మరియు వారి అనుచరులకు మరియు మదీనా ప్రజలకు మీ సంపదను దోచుకొని వెళ్ళుటకు అనుమతినిస్తారా?. మీలో ఎవరికైతే ధనం కావాలో వారి కొరకు నా ధనం సిద్ధముగా ఉన్నది. ఎవరికైతే అన్నపానియాల అవసరం ఉన్నదో వారు నా వద్దకు రండి. అని అన్నాడు. అలా వచ్చినవారికి కొందరికి 200, మరి కొందరికి 300, మరి కొందరికి 500 దీనారులను ఇచ్చాడు. ఆపై ఇలా అన్నాడు. మీకు నచ్చినట్లుగా, మీకు ఇష్టం వచ్చినట్లుగా ఖర్చు చేసుకోండి అని అన్నాడు. కొందరు 20, 20 ఒంటెలను యుద్ధం కోసం ఇచ్చారు. మరి కొందరు యుద్ధంలో పాల్గొనేవారి కుటుంబ సభ్యుల ఖర్చులను భరిస్తాము అని సిద్ధమైనారు. అలా రెండు మూడు రోజులలోనే యుద్ధ ఏర్పాట్లు అన్ని చేసుకున్నారు.

(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పుట 21, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993)

ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా వెంటనే చేరుకోండి అని అతడు ప్రకటన చేశాడు. కాని రెండు మూడు రోజులు వారు యుద్ధ సన్నహాలు చేయడానికే ఖర్చుచేశారు. వారు ఇలా సిద్ధం కావడము మనకు తెల్పునదేమనగా మక్కాకు చెందిన అవిశ్వాసులు ముసల్మానులతో యుద్ధం చేయడానికి కారణాలను అన్వేషించేవారని తెలుస్తుంది. అలా కాకుండా కేవలం వారి వ్యాపార బృందాన్ని కాపాడుకోవడమే లక్ష్యమైనచో వారికి విషయం తెలియగానే వెంటనే పరుగులు తీసేవారు. ఎవరికి దొరికిన ఆయుధాన్ని వారు చేత పట్టుకొని వెళ్ళేవారు. కాని అలా జరుగలేదు. వారు వ్యాపార బృందాన్ని కాపాడడం కోసం కాకుండా యుద్ధం చేయడానికి అన్ని రకాలుగా ఏర్పాట్లు చేసుకొని బయలు దేరినారు.

మరల ఖురైష్‌ల నాయకులను గూర్చి ఇలా లిఖించడం జరిగింది. ఖురైష్‌లకు చెందిన 5గురు నాయకులు ఉమయ్య బిన్ ఖలఫ్, ఉత్బా బిన్ రబీఅ, షైబా బిన్ రబీఅ, జమ్‌అ బిన్ అస్వద్ మరియు హకీం బిన్ హిజామ్‌లు బాణాల ద్వారా యుద్ధానికి వెళ్ళాలా? వద్దా? అని చిట్టిలు వేశారు. అందులో వెళ్ళకూడదు అనే బాణం వచ్చింది. వీరు యుద్ధానికి వెళ్ళకూడదు అని వచ్చింది. అనగా ఏ బాణంపైన వెళ్ళకూడదు అని వ్రాసారో ఆ బాణమే వచ్చింది. కావున వారందరు యుద్ధంలో పాల్గొనకూడదని నిశ్చయించుకున్నారు. కాని వారి వద్దకు అబూ జహల్ వచ్చి, వారిని ఒత్తిడి చేసి తీసుకవెళ్ళాడు. ఈ క్రమంలో ఉఖ్బా బిన్ అబూ ముఅయిత్ మరియు నజర్ బిన్ హారిస్‌లు కూడ అబూ జహల్‌కు తోడుగా నిలిచారు. వారు కూడ ఆయా నాయకులను తమ వెంట రమ్మని ఒత్తిడి చేశారు. ఈ క్రమంలో ఉత్బా మరియు షైబాయిబాల బానిసలు వారితో దేవుని ప్రమాణం! మీరు యుద్ధం కోసం వెళ్ళడం లేదు. మీరు మీ మరణం కోసం వెళ్ళుచున్నారు అని అన్నారు.

అప్పుడు కూడ వారు యుద్ధంలో పాల్గొనకూడదని మరల నిశ్చయించుకున్నారు. కాని మరల అబూ జహల్ ఎంతగా ఒత్తిడిని పెంచాదనగా, వీరు ఇరువురు తప్పని పరిస్థితులలో తమ ఆలోచనలను మార్చుకొని మార్గ మధ్యలో నుండి తిరిగి వద్దాం అని బయలుదేరారు. (సీరతుల్ హల్బియా, సంపుటి 2, పుట 200-201, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2002).

యుద్ధం కోసం అవిశ్వాసుల ఏర్పాట్లు, ప్రయాణం, మరియు ఇతర వివరాలను గూర్చి తదుపరి జుమాలో ఇన్షా అల్లాహ్ ప్రస్తావించుతాను. చాలా వివరముగా ఉన్నాయి.

---

(9 తరువాత) హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు. ఖడ్గం (ఆయుధాల)ద్వారా ఇస్లాంను వ్యాపింపజేయమనే ఆదేశం లేదని ఇస్లాం బోధనలు తెల్పుచున్నాయి. ఆc ఇస్లాం శత్రువులకు వ్యతిరేకముగా అల్ హజ్ అధ్యాయంలో ఖడ్గంను చేతపట్టుకొనుటకు అను మతిని ఇవ్వడం జరిగింది. అందులో కూడ చాలా స్పష్టముగా తెల్పడం జరిగింది. మీకు (శత్రువులకు) వ్యతిరేకముగా జిహాద్ చేయుటకు అనుమతించడం జరుగుతుంది. తద్వారా మీరు ఇస్లాం వ్యతిరేకులతో కేవలం ప్రతీకారం తీర్చుకోవచ్చును. ఎందుకనగా ఒకవేళ నేడు మీరు వారిని వదిలి వేసినచో వారి దుష్కార్యంల వలన మీరే కనుమరుగు అయ్యే అవకాశం ఉన్నది. అంతేగాకా ఈ ప్రపంచంలో మరె మతం కూడ మిగిలి యుండదు. యూదుల ప్రార్థనాలయాలు, క్రైస్తవుల చర్చీలు, ఇతర మతస్థుల మందిరాలు, మీ మస్జిద్‌లు కూడ సురక్షితముగా ఉండవు. ఇక్కడ కేవలం ఎదుర్కొనుటకు మాత్రమే అనుమతినివ్వడం జరిగింది. ఈ అనుమతి కేవలం ఇస్లాంను కాపాడుకోవడం కోసం కాదు, ఇస్లాంను వ్యాపింపజేయడం కోసం కాదు. నిజానికి (అన్ని ) మతాలను కాపాడడం కోసం అనుమతించడం జరిగింది. దీని ద్వారనే ఇస్లాం యుద్ధాలు చేసే మతం కాదని, అన్ని మతాలను కాపాడునట్టి మతమని, ఇస్లాం అన్ని రకాల ఉగ్రకార్యకలాపాలను వ్యతిరేకిస్తుందని, అన్ని రకాల తీవ్రవాద కార్యకలాపాలను వ్యతిరేకిస్తుందని తెల్పబడమైనది.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు. నేడు ముసల్మానులు ఇస్లాం పేరుతో చేస్తున్న పనులు నిజానికి ఇస్లాంకు తలవంపులు తీసుకవస్తున్నాయి. వారు తమ స్వప్రయోజనాల కోసం ఖుర్ఆన్ సూక్తులకు తప్పుడు అర్థాలను తీస్తున్నారు. తద్వారా ఈ క్రూర జిహాద్‌కు అనుమతి ఉన్నదని, ఇది ఇస్లాం బోధనలలో ఒక భాగమే అని నిరూపించాలని చూస్తున్నారు. నేను ముందుగా తెల్పినట్లుగా ఇస్లాం ఇతర మతాలను కూడ కాపాడుతుంది. అంతేగాని ఉగ్రవాదంతో, తీవ్ర వాదంతో ఇతర మతాలను నాశనం చేయడంలో, ఖడ్గంతో ఇస్లాంను వ్యాపింప జేయడంలో ఇస్లాంకు ఏ మాత్రం సంబంధం లేదు.

ప్రశ్న: ఒకరు ఇస్లాం మరియు అహ్మదియ్యా జమాఅత్ సేవలో అమరుడైన సయ్యద్ తాలిఅ (అమరుడు) వలే ఎలా పరివర్తనం చేందగలరు?.అని మరొక బాలిక ప్రశ్నించింది.

సమాధానం: చాలా కష్టించి అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌కు సేవలందించుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా సందేశాన్ని ఇతరులకు చేరవేయవలెను. ఒక విశ్వాసిరాలుగా, ఒక అహ్మదియ్యా బాలికగా తమ ఆదర్శవంతమైన ఉదాహరణను నిలవాలి. అప్పుడు ప్రజలు మిమ్ములను చూసి ఈ అహ్మదియ్యా బాలికలు నిజమైన ఇస్లాం బోధనలను అనుసరిస్తున్నారు అని ప్రభావితులు కావాలి. ఒక అమరత్వం విషయానికి వచ్చినచో అల్లాహ్ తాలా ఎవరికి ఈ అనుగ్రహాన్ని అనుగ్రహించునో అతనికే తెలుసు. మనం మాత్రం కనీసం ఇస్లామీయ బోధనలను అనుసరిస్తూ మన బాధ్యతలను మనం నెరవేర్చుటకు ప్రయత్నించాలి. ఒక మంచి విశ్వాసిగా, ముసల్మానుడిగా నిరూపించుకోవాలి.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 16 నవంబర్ 2021కు కృతజ్ఞతలు)

# 30 అక్టోబర్ 2021న హ్రజత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ నార్తే ఇంగ్లాండ్ మరియు స్కాట్లాండ్‌కు చెందిన 13 నుండి 15 సంవత్సరాల నాసిరాతుల్ అహ్మదియ్య బాలికలతో ఆన్‌లైన్ సమావేశం

30 అక్టోబర్ 2021న హ్రజత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ నార్తే ఇంగ్లాండ్ మరియు స్కాట్లాండ్‌కు చెందిన 13 నుండి 15 సంవత్సరాల నాసిరాతుల్ అహ్మదియ్య బాలికలతో ఆన్‌లైన్ సమావేశాన్ని నిర్వహించారు. హుజూర్ అన్వర్ ఈ సమావేశం కోసం ఇస్లామాబాద్ టెలిపోర్డులో ఉన్నటు వంటి ఎం.టి.ఏ కార్యాలయానికి చేరుకున్నారు. కాగా నాసిరాతుల్ అహ్మదియ్య సభ్యులు మాంచెస్టర్‌లోని దారుల్ అమాన్ మస్జిద్ నుండి ఆన్‌లైన్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశ ప్రారంభం ఖుర్‌ఆన్ మజీద్ పారయణంతో ప్రారంభమైనది. ఆ తరువాత నాసిరాతుల్ అహ్మదియ్య సభ్యురాల్లు తమ ఉపశాఖ ముఖ్యోద్ధేశాలు మరియు ప్రస్థుతం నెలకొన్న పరిస్థితులనుగూర్చి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలాను కొన్ని ప్రశ్నల రూపంలో అడిగి వాటికి తగిన సమాధానంను పొందు భాగ్యమును చేజిక్కించుకున్నారు.

ప్రశ్న: సమాజంలో నెలకొన్న మేధడుకు సంబంధించిన జబ్బులు మరియు మానసిక ఒత్తిడిని గూర్చి హుజూర్ గారి అభిప్రాయం ఏమిటి? అని ఒక బాలిక ప్రశ్నించింది.

సమాధానం: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా తెలిపారు. కొన్ని సందర్భాలలో మనం అధికముగా ప్రాపంచికతలో మునిగిపోవడం వలనే (మెదడుకు చెందిన జబ్బులు ) రావడం జరుగుతుంది. మన ఆలోచనలు, అభిరుచుల క్రమం కూడ మారిపోయింది. అల్లాహ్ ప్రేమాభిమానాలను, సాన్నిహిత్యాన్ని పొందడానికి బదులుగా మనం ప్రాపంచిక పరికరాల వెనకాల పరుగెత్తు తున్నాము. ఇదే మొదటి కారణం. ప్రాపంచిక కోరికలు నెరవేరనప్పుడు, మీరు కోరుకున్నవి మీకు దక్కనప్పుడు, మీలో ఉదాసీనత ఏర్పడుతుంది. ఈ ఉదాసీనత మీలో ఆందోళనను కల్గిస్తుంది. అందుకే అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ కరీంలో మనశ్శాంతికి ఉత్తమమైన మార్గం దైవద్యానం అని తెలిపాడు. ఫలితముగా మేధస్సు కూడ ప్రశాంతంగా ఉంటుంది. అందుకే మీకు ఎప్పుడు ఏ సమస్య ఎదురైనా కూడ ముందుగా అల్లాహ్‌ను స్మరించుకోండి. అతని ముందు సాష్టాంగం చేయండి. అందుకోసం క్రమం తప్పకుండా 5 పూటల నమాజ్‌లను, స్వచ్ఛతతో చదవండి. అప్పుడు అల్లాహ్ మీకు మనశ్శాంతిని చేకూర్చుతాడు. సంతృప్తిని కల్గిస్తాడు. ఫలితముగా మీరు ప్రశాంతంగా, ఆరోగ్యముగా ఉంటారు.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు. నేడు ప్రాపంచిక భోగభాగ్యాల వెనుక ఎక్కువగా పరుగెత్తువారే అధికముగా మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారు. అందుకే మీరు ఒకవేళ ఎక్కువ సమయాన్ని అల్లాహ్ సన్నిధిలో ఉండడానికి కేటాయించినచో సుమారు 80% మానసిక ఒత్తిళ్ళు మాయమైపోతుంటాయి. అందుకే మీరు చాలా అదృష్టవంతులు. అల్లాహ్ మీకు (అహ్మదియ్య) జమాఅత్ సభ్యులు అయ్యే అవకాశాన్ని కల్పించాడు. అనగా ఈ కాలపు ఇమాం మహ్దిని అనగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం అవతరించిన మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు భాగ్యాన్ని కల్పించాడు. వారు (అ) మనకు ఇలా హితోపదేశం చేశారు. " ప్రాపంచిక పరికరాల వెనకాల పరుగెత్తుటకు బదులుగా మీ సృష్టికర్త యొక్క సాన్నిహిత్యాన్ని పొందుటకు ప్రయత్నించుము. ఈ సాన్నిహిత్యమే మీకు ప్రశాంతతను, మనశ్శాంతిని చేకూర్చుతుంది. ".

ప్రశ్న: ఏ మతాన్ని అనుసరించకుండా కూడ ప్రజలు తమ తమ పనులను పూర్తి చేసుకుంటున్నప్పుడు మరి మతాన్ని అనుసరించవలసిన అవసరం ఎందుకు వచ్చింది? అని ఒక బాలిక ప్రశ్నించింది.

సమాధానం: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు: గుణగణాల విషయానికి వచ్చినచో ఒక నాస్తికుడి గుణగణాలు కూడ ఉత్తమముగా ఉండవచ్చును. అతనిలో ఎల్లప్పుడు నిజమే పలికే అలవాటు ఉండవచ్చును. అందుకు భిన్నముగా చూసినచో కొందరు మతాన్ని విశ్వసించేవారు కూడ (ఎల్లప్పుడు) సత్యం మాట్లాడక పోవచ్చును. కొన్ని సందర్భాలలో విశ్వసించేవారే ఎక్కువ అబద్దాలు ఆడుతుండవచ్చును. ఈ విధముగా చూసినచో ఒక నాస్తికుడు కూడ ఒక విశ్వాసి కంటే ఉత్తముడిగా గుర్తించబడవచ్చును. కాని దీనికి తోడుగా నాస్తికులు ఈ ప్రపంచంలో ఉన్నటు వంటి సుగుణాలన్నియు లేదా మానవజాతి అలవర్చుకున్న ఉత్తమ గుణగణాలన్నియు అల్లాహ్ ప్రవక్తలు, సందేశహరుల ద్వారనే మన వరకు చేరాయని స్వీకరిస్తుంటారు. కావున దీని ద్వారా ఈ ప్రపంచంలోకి ఉత్తమ సుగుణాలను తీసుకవచ్చింది కేవలం మతము మాత్రమే అని తెలుస్తుంది.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: ప్రాపంచిక జీవితమే అసలైన జీవితం కాదని, మరణించిన తరువాత కూడ ఒక జీవితం ఉంటుందనే విషయాన్ని, అదే విధముగా ఈ తాత్కాలిక జీవితం తరువాత ఒక శాశ్వతమైన జీవితం ఉంటుందని అనేక మంది ప్రవక్తల ద్వారా అల్లాహ్ తాలా మనకు తెల్పినాడు. అల్లాహ్ తాలా మరల ఇలా తెలిపాడు. మీరు ఈ ప్రపంచంలో మంచి పనులు చేసినచో, దేవుని పట్ల ఉన్నటు వంటి మరియు మీతో పాటు జీవనం కొనసాగిస్తున్న మానవజాతి పట్ల ఉన్న టు వంటి మీ మీ బాధ్యతలను మీరు నెరవేర్చినచో అందుకు ఫలితముగా అల్లాహ్ తాలా ప్రళయదినమున మీకు ఉత్తమ ప్రతిఫలమును అందించును. అందుకే కేవలం సుగుణాలను కల్గియుండడమే సరిపోదు. ఒక నిజమైన విశ్వాసుడు అల్లాహ్ హక్కులను చెల్లించాలి. అల్లాహ్ తాలా బోధించిన బోధనలకు అనుగుణముగా కూడ నడుచుకోవాలి, అల్లాహ్ హక్కులను తప్పకుండా నెరవేర్చవలెయును అని మీకు తెల్పడం జరుగుతుంది. మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. అతడు మమ్ములను ప్రార్ధించడం వలన మాకు (అల్లాహ్ తాలాకు) ఎలాంటి ప్రయోజనం చేకూరదు. ఇది మీ (మానవుల) ప్రయోజనార్ధమే. ఎందుకనగా అల్లాహ్ తాలా వారికి ఈ ప్రపంచంలో మరియు పరలోకములో ప్రతిఫలములను అందించును. రెండవ విషయమేమనగా అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు. మీరు మీతో పాటుగా జీవిస్తున్న ఇతర మానవుల హక్కులను కూడ నెరవేర్చవలెను. అందుకు ప్రతిఫలం కూడ ప్రళయదినమున మీకు లభించును. విశ్వసించని ఒక నాస్తికుడికి అతడు చేసిన మంచి పనులకు ఈ ప్రపంచంలోనే ప్రతిఫలము లభిస్తుంది. కాని ఒక విశ్వాసి ఇహలోకంలో కూడ ప్రతిఫలాన్ని పొందుతాడు, పరలోకంలో కూడ ప్రతిఫలాన్ని పొందుతాడు. ఒక మతాన్ని అనుసరించడం వలన కలిగే ప్రయోజనం ఇది.

ప్రశ్న: ఆ బాలిక పాఠశాలలోని పాఠ్యపుస్తకాలలో ఉగ్రవాదంను గూర్చి ఒక పాఠం ఉన్నది. కావున ఇస్లాంకు ఉగ్రవాదానికి ఎలాంటి సంబంధం లేదు? అని ప్రజలకు ఏ విధముగా నచ్చజెప్పాలి? అని ఒక బాలిక అడిగింది.

సమాధానం: ఇస్లామీయ బోధనలకు ఉగ్రవాదానికి ఎలాంటి సంబంధం లేదు. అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ కరీంలో ఒక వ్యక్తిని హత్య చేసినచో మానవ జాతి మొత్తాన్ని హత్య చేసినదానికి సమానం అని, అదే విధముగా ఒక వ్యక్తి ప్రాణాలు కాపాడడం మానవ జాతి మొత్తం ప్రాణాలను కాపాడడంతో సమానం అని ఎంతో స్పష్టముగా తెల్పినాడు. ఒక అమాయక వ్యక్తిని హత్య చేయడం వలన మీరు నరకానికి పోతారు అని ఖుర్‌ఆన్ కరీం తెల్పుచున్నది. ఒక విశ్వాసిని హత్య చేసిన కూడ నరకానికి పోతారు. కాని నేడు ముసల్మానులను చూసినచో వారు ఏమి చేస్తున్నారు?. ముసల్మానులు ఒకరికొకరు చంపుకుంటున్నారు. అందుకే ఇతరులను హత్య చేస్తున్న వారందరు ఖుర్‌ఆన్ కరీం బోధనల ప్రకారం మరియు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాల ప్రకారం నరకానికి పోతారు. (8లో..)

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

(2వ పేజీ తరువాత) అనగా అతడితో చేసిన ఈ వ్యాపారమునకు మీరు సంతోషపడుడు, చాలా గొప్ప విజయమిదే.

మన కరుణామయుడైనా, దయాసాగరుడైనా అల్లాహ్ మనపై ఎంతటి ఉపకారం చేశాడనగా, అతడే మనలను పుట్టించెను, అతడే మనకు జీవితంను ప్రసాధించెను. అతడే సంపాదించే శక్తిని ఇచ్చెను, అంతకు మించి అతడు ఇచ్చిన అనుగ్రహము, అతని కరుణ ద్వార సంపాదించిన ధనములో నుండి ఒక భాగమును అతని ప్రీతి కొరకు అతని మార్గములో ఖర్చు చేసినందున ఆ దైవం ఎంతో సంతోషించి ఫలితముగా స్వర్గము లభించుననే శుభవార్తను ఇచ్చెను. నిజము చెప్పదలచినచో ఒక విశ్వాసికి ఇంతకు మించిన మరొక అద్భుతమైన బహుమానం ఏదైన ఉందునా?.

దైవ మార్గములో ఖర్చు చేయు విషయంను గూర్చి, ఈ పుణ్యకార్యములో అలసత్వం వహించు వారిని నిర్లక్ష్యం వదిలివేయమని హెచ్చరిస్తూ అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను:

**యా అయ్యు హల్లజీన ఆమను అన్‌ఫికు మిమ్మ రజక్‌నా కుం, మిన్ ఖబిలి అన్ యాతియ యౌముున్ ల్లా బైఉన్ ఫిహి వలా ఖుల్లతున్ వలా షఫా అతున్ వల్ కాఫిరూన హుముజ్వాలిమూన్.**

**(సురహ్ బఖరహ్ : 255).**

అనగా ఓ విశ్వాసులారా! క్రయ విక్రయాలు గాని, స్నేహము కాశ్రీనని, మధ్యవర్తిత్వము కాని ఉండని దినము రాక ముందే మేము మీకు ప్రసాదించిన దానిలో నుండి వినియోగపర్చుడు. అవిశ్వాసులే అన్యాయము చేయువారు.

ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, దైవ మార్గములో ఖర్చు చేయని వారిని అల్లాహ్ తాలా దౌర్భాసుడని పేర్కొనెను. పరలోకములో లభించే అద్భుత బహుమానాలకు బదులుగా కేవలం తాత్కలికమైన ఈ ప్రాపంచిక సంతోషాలకు, సౌఖ్యములకు ప్రాధాన్యత నిచ్చే వారిని మించిన మరొక దౌర్భాగ్యుడు ఎవరైన ఉండునా?.

దైవానుగ్రహమును చేకూర్చునటు వంటి ఈ కొన్ని పవిత్ర ఖుర్ఆన్ సూక్తుల ప్రస్తావన తరువాత మనమిప్పుడు మన ప్రియతమ నాయకుడు హజ్రత్ ఖాతముల్ అన్బియా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభప్రదమైన, మార్గ దర్శకమైన ప్రవచనములను కూడ పరిశీలించుదాం. ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ మానవుని వద్ద ఎలాంటి విద్యా బుద్ధులు నేర్చుకొని నిరక్షరాసులు, వారు కేవలం సర్వజ్ఞాణి అయిన అల్లాహ్ తాలా నుండే ప్రపంచము మొత్తంనకు మార్గదర్శకం చేయు, సన్మార్గం చూపు విద్యను అభ్యసించెను. ఆర్థిక త్యాగాలకు చెందిన అంశంలో కూడ వారు తమ సమాజీకులకు అసాధారణమైన మార్గదర్శకం చేసి చూపిరి. వాటిలో కొన్నింటిని ఉదాహరణగా మీ ముందు ప్రస్తావించెదను. వారి ప్రతి ఆదేశము ఎంతో శ్రద్ధతో చదువి, గుర్తుంచుకోవలసినవి.

ఒక దైవ ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు: "ఓ ఆదమ్ సంతానమా! నీవు విశాల హృదయంతో దైవ మార్గములో ఖర్చు చేయుము. ఫలితముగా అల్లాహ్ తలా కూడ నీపై ఖర్చు చేయును. "

**(ముస్లిం కితాబు జ్జకాత్, హదీస్ 2308)**

మరో ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు. " అల్లాహ్ తాలా ఒక వ్యక్తికి ధనమును ప్రసాదించి, ఆ ధనమును సరైన మార్గములో ఖర్చు చేయుటకు కావలసిన అసాధారణమైన విజ్ఞానాన్ని అందించినచో," అట్టి వ్యక్తి గర్వించదగిన వ్యక్తి.

**(బుఖారి, కితాబు జ్జకాత్, బాబ్ ఇన్ఫాఖుల్ మాలి ఫి హఖ్ఖిహు)**

మరొక ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు. " సంపద అధికముగా ఉన్న వ్యక్తియే ధనవంతుడు కాదు, ఎవరి హృదయం విశాల దృక్పథంను కల్గి ఉండునో వారే ధనవంతులు, అనగా మనస్పూర్తిగా దేవుని మార్గములో లెక్కచేయకుండా ఖర్చు చేయువారు. "

**(తిర్మిజి, అబువాబు జ్జహద్, బాబ్ మా జాఅ ఇన్నల్ ఘని ఘని ఉన్నఫ్సి.)**

మరొక ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు: " దేవుని మార్గంలో ఖర్చు చేసిన వ్యక్తికి, ఫలితముగా ఏడు వందల రెట్లు అధికముగా ప్రతిఫలమును అందించును."

**(తిర్మిజి, బాబ్ ఫజల్ అన్నఫకతు ఫి సబీలిల్లాహి)**

మరొక ఉల్లేఖనంలో ఇలా గలదు: " సత్కార్యములన్నింటిలో ఉత్తమమైన సత్కార్యము దాన ధర్మాలు చేయుట."

**(అల్ ముఅజిముల్ కబీర్ లిల్ తిబ్రాని, హదీస్ సంఖ్య 12663, కన్‌జుల్ ఆమాల్ హదీస్ సంఖ్య 16015)**

మరొక హదీస్‌లో ఇలా గలదు: " ప్రతి రోజు ఉదయం ఇరువురు దేవదూతలు అవతరించెదరు, వారిలో ఒకరు ఓ అల్లాహ్! దైవ మార్గములో ఖర్చు చేయువారికి శ్రేష్టమైన ప్రతిఫలములను సమకూర్చుము, మరియు వారి అడుగుజాడలో నడుచువారిని కూడ పుట్టించుము. అని, రెండవ దూత ఓ అల్లాహ్! ధనమును నిల్వచేయు వారిని వినాశనం చేయుము, అనుగ్ర రహితులను చేయుము. అని దుఆలు చేయుదురు. "

**(బుఖారి, కితాబుజ్జకాత్, బాబ్ ఖౌలుల్లాహ్ తాలా, ఫ ఇమ్మా మన్ అతా వత్తఖా, అల్లాహుమ్మ అఅత మున్‌ఫిఖ్ మాల ఖలఫన్)**

(ఉత్తమమైన, సంస్కారవంతమైన సంతానంను పొందని వారికి ఈ హదీస్‌లో ఒక గొప్ప హితబోధ గలదు. ఓ పరీక్షించే వారలారా! ఈ చిట్కాను కూడ పరీక్షించి చూడు.)

మరొక ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు: " దేవుని మార్గంలో ఖర్చు చేసి, దేవుని వద్ద భద్రపర్చుకున్నదే మీ అసలైన సంపద. మిగిలిన సంపద అంతయు మీ వారసులదే."

**(ముస్లిం కితాబు జ్జకాత్ బాబ్ బయాన్ అన్న అఫజల్ సద్‌ఖతు అస్సహీహు అశ్శహీహు హదీస్ సంఖ్య 2383)**

మరొక హదీస్‌లో ఈ విధముగా గలదు: " ముసల్మాను వ్యక్తి దాన ధర్మాలు చేసినచో అతని ఆయుష్షు పెరుగును. నీచ మరణం నుండి కాపాడబడును."

**(కన్‌జుల్ ఆమాల్ హదీస్ సంఖ్య 16062)**

మరొక హదీస్‌లో ఈ విధముగా గలదు: " ప్రతి సమాజానికి ఒక పరిశీలన గలదు, నా సమాజం మాత్రం ధనముతో పరిక్షించబడును."

**(తిర్మిజి కితాబుజ్జహద్, బాబ్ మా జాఅ అన్ ఫితునతి హాజల్ ఉమ్మతి ఫిల్ మాలి.)**

మరల ఇలా గలదు: " దైవ మార్గములో లెక్క పెట్టుచు ఖర్చు చేయకుము, అలా చేసినచో అల్లాహ్ తాలా కూడ మీకు లెక్క ప్రకారముగానే ప్రతిఫలమును ఇచ్చును. మీ ధన సంచులను లోభితనంతో మూటలు కట్టి దాచుకోకుము, అలా చేసినచో అవి అలానే కట్టి పడి ఉండును. కావున మీకు సాధ్యమైనంత వరకు విశాల భావనతో ఖర్చు చేయుము."

పవిత్ర ఖుర్ఆన్ మరియు అహదీస్‌లో లభించే మార్గదర్శనమును పరిశీలించినచో దైవ సామీప్యమును, దైవ ప్రీతిని పొందుటకు కావలసిన ఖచ్చితమైన, నమ్మకమైన మార్గం కేవలం ఆర్థిక త్యాగం చేయడమే నని స్పష్టముగా తెలుస్తుంది. ఆ ఆర్థిక త్యాగాల వలన త్యాగము చేయువారికి ఒకవైపు అల్లాహ్ ప్రీతి లభించడంతో పాటు, మరోవైపు అలాంటి స్వచ్ఛమైన దైవ దాసులకు ఈ ప్రపంచములోనే దయామయుడు, కరుణా మయుడైన అల్లాహ్ అధికముగా అనుగ్రహించడం మొదలు పెట్టును. తన సన్నిధి నుండి వారి ఒడిని తన అనుగ్రహములతో నింపును. అసంఖ్యాకముగా అనుగ్రహించును. వారి కష్టాలను, బాధలను దూరం చేయును. వారి జీవితంలోనే శుభములను చేకూర్చును. ఇవియే గాకుండా వారికి వారి జీవితంలోనే స్వర్గమయమైన జీవితమును ప్రసాధించును. అంతేగాకా స్వయముగా తానే వారి సంరక్షణ బాధ్యతలను చేపట్టును. వారి అవసరాలను తీర్చును. ఆర్థిక త్యాగం చేయువారికి పరలోకములో స్వర్గం అనుగ్రహించెదనని ఖచ్చితమైన వాగ్దానము అల్లాహ్ చేసినాడు. అందులో ఎలాంటి సంశయం లేదు.

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం యొక్క పవిత్ర ఉపదేశములు:**

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
Rajahmundry
Kadiyapu lanka, E.G.dist.
Andhra Pradesh 533126.
#email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తమ రచనలలో, బోధనలలో దైవ మార్గంలో ఖర్చు చేయు విషయంను గూర్చి ఎంతో విపులీకరించిరి. అంతేగాకుండా తమ అనుచరులకు దాని ప్రాముఖ్యత మరియు ప్రాధాన్యత, ఆవశ్యకతను గూర్చి తెలియజేస్తూ ఈ మార్గంలో ముందుకు రావాలని సూచించడం జరిగింది. ఆ అనంత సంపదలో నుండి కొన్నింటిని ఉదాహరణగా నేను మీ ముందు ప్రస్తావించెదను.

విజ్ఞానము, వివేకము, ఆధ్యాత్మిక ప్రభావం దృష్ట్యా ఆ ఉపదేశములకు ఎంతో ప్రాధాన్యత గలదు. కావున వాటికి తమ హృదయంలో చోటు కల్పించేవారి అవసరం మాత్రమే నేడు గలదు. వారు (అ) ఇట్లనిరి: " అల్లాహ్ తాలా మార్గంలో తమ శక్తి సామర్థ్యములన్నింటిని జీవం ఉన్నంత కాలము అర్పించడమే స్వచ్ఛమైన ఇస్లాం. సత్ఫలితముగా పావనమైన జీవితంనకు అర్హులగుదురు గాకా!.

(అల్ హాఖం, సంపుటి 4, సంఖ్య 29, తేది ఆగస్టు 16, 1900. పుట 3, మల్ఫూజాత్ సంపుటి 2, పుట 90)

" స్వచ్ఛముగా భోగభాగ్యముల నిచ్చువాడు అల్లాహ్‌యే. అతనిపై నమ్మకంను కల్గి ఉన్న వ్యక్తి ఏనాడు సిరిసంపదల నుండి దూరం కాదు. అతడు వివిధ మార్గాల ద్వారా, వివిధ ప్రాంతాల నుండి తనపై మక్కువను పెంచుకునే వారికి సిరిసంపదలను అందించును. నాపై నమ్మకంను కల్గిన వారికి, నాపై విశ్వసనీయత ఉన్నవారికి నేను ఆకాశము నుండి వర్షింపజేయును. వారి పాదాల క్రింది నుండి బహిర్గతము చేయుదును. అందుకే ప్రతి ఒక్కరు దేవునిపై నమ్మకమును పెంచుకోవాలి. "

( మల్ఫూజాత్ సంపుటి 9, పుట 360)

" ఏ వ్యక్తి...... అత్యవసర కార్యములలో ధనమును ఖర్చు చేయు వ్యక్తి ధనములో తరుగుదల వచ్చునని నేను భావించడం లేదు. పైగా అతని ధనములో శుభములు కల్గును. అందుకే అల్లాహ్ తాలాపై పూర్తి నమ్మకాన్ని పెంచుకొని, పూర్తి సుగుణాలతో, ధైర్యముతో, సహసంతో ముందుకు సాగగలరు, ఇదే దైవ మార్గంలో ఖర్చు చేయు సరైన సమయం. ఆ తరువాత వచ్చు కాలంలో ఒక బంగారు పర్వతమును దైవ మార్గములో ఖర్చు చేసినను నేడి చేసిన కొన్ని పైసల త్యాగమునకు అది సరితూగదు. .... తమ ప్రియమైన ధనమును అతని మార్గములో ఖర్చు చేయువారే ఈ జమాఅత్‌లో చేరిన వారని భావించబడునని అల్లాహ్ తాలా నిశ్చయముగా పదే పదే తెలుపెను.

మీరు ఒకే కాలములో ధనమును మరియు దేవున్ని రెండింటిని ప్రేమించడం అనేది సాధ్యము కాని విషయం. కేవలం ఒకదానిని మాత్రమే ప్రేమించగలరు. కావున అల్లాహ్‌ను ప్రేమించు వారే అదృష్టవంతులు. ఒకవేళ ఎవరైనా మీలో దేవున్ని ప్రేమించి, అతని మార్గంలో ధనమును ఖర్చు చేసినచో అతని ధనములో ఇతరుల కన్న అధికముగా సంవృద్ధి కల్గునని నేను భావిస్తున్నాను. ఎందుకనగా ధనము స్వయముగా రాదు. అది కేవలం దేవుని అనుమతితో వచ్చును. కావున దేవుని కోసం తన ధనములో కొంత భాగాన్ని వదిలి వేయువారు తప్పకుండా ఆ భాగమును తిరిగి పొందెదరు. కాని ధనమును ప్రేమించి, దైవ మార్గంలో చేయవలసిన సేవ చేయని వ్యక్తి ఒకరోజు తప్పక తన సర్వస్వంను కోల్పోవును.

మీ ప్రయత్నాల వలన ధనము వచ్చునని ఆలోచించకుము. అది కేవలం దేవుని అనుమతితోనే వచ్చునని గుర్తుంచుకొనుము. అదే విధముగా మీరు కొంత ధనమును అతని మార్గంలో ఖర్చు చేసి, లేదా ఏదేని కార్యమును నెరవేర్చి అల్లాహ్‌పై, అతని ప్రవక్తపై ఉపకారము చేశానని భావించుకొనకుము. అతడు మీకు సేవ చేయు భాగ్యము కల్పించడమే అతడు మీకు చేసిన ఉపకారమని తెలుసుకొనుము. అల్లాహ్ మీ సేవలకు అతీతుడని నేనే పదే పదే తెల్పుచున్నాను. అతడు మీకు సేవచేయు అవకాశమును కల్పించడమే అతని అనుగ్రహము. ( వ ం జు ్ మ ఆ ఇస్తిహారాత్, సంపుటి 3, పుట 497-498)

" లోభితనం, విశ్వాసం రెండు ఒకే హృదయంలో ఏకము కాలేవని నేను నమ్ముచున్నాను. స్వచ్ఛమైన మనస్సుతో అల్లాహ్‌ను విశ్వసించు వ్యక్తి కేవలం తన ఇనుప పెట్టెలో దాచుకున్న ధనమును తన ఆస్తిగా భావించడు. అతడు దేవుడిచ్చిన సంపదలన్నింటిని ఆస్తిగానే భావించును. సూర్యకిరణాల వలన అంధాకారం తొలిగిపోయినట్లుగా అతని లోభితనం కూడ దూరం మగును..... ఆ సమయంలో మీరు ఏదేని సత్కార్యము చేసినను, లేదా ఆ సమయంలో ఏదేని సేవ అందించినను. తమ విశ్వసనీయతపై ముద్రను వేసుకున్న వారగుదురు. ఫలితముగా మీ వయస్సు పెరిగి పోవును. మీ సిరిసంపదలలో శుభములు కల్గును."

(మజ్మూఅ ఇస్తిహారాత్ సంపుటి 3, పుట 498)

" నేడు ఇస్లాం ధర్మమునకు ప్రాణం పోయడమే నా దృష్టిలో ముఖ్యమైన కర్తవ్యము. ఇస్లాంకు అన్ని రకాల సేవల అవసరం గలదు. దాని అవసరాల రీత్య మనము మరే అవసరానికి ప్రాధాన్యతను ఇవ్వలేము. ...... నేడు అత్యవసరముగా మనము చేయవలసినదేమనగా సాధ్యమైనంత వరకు, శక్తి సామర్థ్యములు ఉన్నంత వరకు ఇస్లాంకు సేవ చేయడమే. ఇస్లాం పునర్జీవనం కోసం సాధ్యమైనంతగా ఖర్చు చేయవలసి ఉండును.

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 327)

" తమను తాము బైఅత్ చేసిన వారిలో లెక్కించుకొను వారందరు నేడు తన ధనముతో ఇస్లాంకు సేవ చేయగలరు. బైఅత్ చేసిన ప్రతి వ్యక్తి తనకు సాధ్యమైనంత వరకు సహాయము చేయవలెను. తద్వారా అల్లాహ్ తాలా కూడ వారికి సహాయం అందించును. .... ప్రతి వ్యక్తి యొక్క స్వచ్ఛత అతని సేవ ద్వారానే గుర్తించబడుతుంది. ప్రియులారా! ఇది ధర్మము కొరకు, ధార్మిక లక్ష్యాల కోసం సేవ చేయు సమయం. ఈ అవకాశమును అదృష్టముగా భావించుము. దీనిని వదులుకున్నచో మరెన్నడు అవకాశం లభించదు."

(కిస్తియే నూహ్, రూహాని ఖజయాన్ సంపుటి 19, పుట 83)

" ధనమును అతిగా ప్రేమించకుము. ఎందుకనగా మీరు ధనమును వీడనిచో ధనము మిమ్ము వీడు సమయం వచ్చును."

(మజ్మూఅ ఇస్తిహారాత్ సంపుటి3, పుట 318)

సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా ప్రసంగించిరి:

"ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలము, ఈ కాలంలో ఆర్థిక పరమైన త్యాగంతో జిహాద్ చేయవలసి ఉన్నది. ఎందుకనగా ఈ త్యాగం చేయకుండా ఇస్లాంపై గల ఆరోపణలను ఖండించుటకు తగిన లెటరేచర్‌లను ప్రచురించలేము, పవిత్ర ఖుర్‌ఆన్‌ను వివిధ భాషలలో అనువాదించలేము. అనువాదించిన పవిత్ర ఖుర్‌ఆన్‌ను ప్రపంచ నలుమూలల వరకు వ్యాపింప చేయలేము. మిషన్‌హౌజ్‌లను నిర్మించలేము. మురబ్బి మరియు ముబల్లిఘ్‌లను తయారు చేయలేము. తయారు చేయబడిన మురబ్బీలను, ముబల్లిఘ్‌లను వివిధ ప్రాంతాలకు పంపించలేము. మస్జిద్‌లను నిర్మించలేము. పాఠశాలలు, కళాశాలలు నిర్మించి వాటి ద్వారా పేద పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పించలేము. ఆసుపత్రిల ద్వారా బాధిత కుటుంబాలకు వైద్యం అందించలేము. మానవ సేవ చేయలేకపోవుదుము. ప్రపంచములోని ప్రతి మూలలో ఉన్న ప్రతి వ్యక్తి వరకు ఇస్లాం సందేశము చేరనంత వరకు, పేదవారి అవసరాలను తీర్చుటకు ఒక ప్రక్కా ప్రణాళికను అమలు చేయనంత వరకు ఈ ఆర్థిక పరమైన జిహాద్ కొనసాగుతుండాలి. కావున తమ తమ సామార్థ్యములను అనుగుణముగా ప్రతి అహ్మది ఈ జిహాద్‌లో భాగస్వామ్యులు కావాలి." (జుమఅ ప్రసంగం, మార్చి 31, 2006, ప్రచురణ అల్ ఫజల్ లండన్ 21 ఎప్రిల్ 2006, పుట 6)

**విశ్వసనీయత గల ఆర్థిక త్యాగాల సంఘటనల ఉదాహరణలు:**

దేవుని ఆదేశమును ఆలకించి ప్రభావితం చెందుతూ తమ జీవితమును ఒక్క క్షణములో మార్చుకునే లక్షణముతో అల్లాహ్ తాలా మానవున్ని సృష్టించెను. హజ్రత్ ఉమర్ (ర) ను గూర్చి కాన వఖాఫన్ ఇన్‌దల్ ఖుర్‌ఆన్ అనగా పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తిని ఆలకించిన వెంటనే ఆచరించేవారు, ఇతర ఆలోచనల నుండి వదిలివేసెవారు. హజ్రత్ అబూబకర్ (ర) నోటి వెంట వమా ముహమ్మదున్ ఇల్లా రసూలున్ ఖద్ ఖలత్ మిన్ ఖబ్లిహి ర్రుసుల్. (ఆలే ఇమ్రాన్ :145). అనే పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తిని విన్న తరువాత హజ్రత్ ఉమర్ (ర) పరిస్థితి ఎలా మారింది?. తల తీస్తానన్న ఖడ్గం చేతిలో నుండి జారిపోయినది. స్వయముగా నిలబడలేక పోయిరి. కొన్ని సార్లు ప్రవక్త (స) ప్రవచనములు వారి చెవిలో పడగానే వారి జీవితంలో ఒక గొప్ప పరివర్తనవ జరుగుతుంది. వీధిలో నడుస్తున్న అనుచరుడి చెవిలో "కూర్చొనుము" అనే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశ పదజాలం పడగానే, ప్రతక్ష్యముగా ఆ అనుచరుడు ఉద్దేశింపబకున్నను, వెంటనే నేలపై కూర్చొనెను. మధ్యపానం విచ్చల విడిగా కొనసాగుచున్న రోజులవి." నేటి నుండి మధ్యపానం నిషేదించబడినది" అనే చాటింపును వినగానే, మత్తులో ఉన్న కూడ అనుచరులు లేచి మద్యం గల కుండలనన్నింటిని కర్రలతో ముక్కలు ముక్కలు చేసిరి. వాస్తవానికి సత్కార్యములో ప్రతి విశ్వాసి ఈ విశ్వాస ప్రామాణికమును పొందుటకు ప్రయత్నించవలెను. ఈ ఉద్దేశంతోనే ప్రతి ఉపన్యాసంలో పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులను, అహదీస్‌లను, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశమును క్రోడికరించడం జరుగుతుంది. ఫలితముగా విశ్వాసుల హృదయాలలో పవిత్రతో పాటు ఒక

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 13 JUL 2023 Issue No. 28.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

నూతన ఉత్సాహం ఒరవడుతుంది..... ఒక్కొక్కసారి క్రియాత్మక ఉదాహరణల ద్వారా మానవుడు ప్రభావితుడై సద్గుణమును అలవర్చుకొనును.

మానవుడు స్వాభావికముగా ఉదాహరణలను కోరుకుంటాడు. ఇతరుల పుణ్య కార్యకలాపాల ఫలితాల వలన అతని హృదయంలో పుణ్య కార్యాలోచనలు ప్రేరేపితమగును. అతనిని కూడ అందుకు అనుగుణముగా నడుచుకొనుటకు అవి దోహదపడుతాయి. పరమ పావన సందేశహరుడు కూడ " ఇతరుల సత్కార్యముల నుండి గుణపాఠంను ఆశించు వ్యక్తి నిజముగా అదృష్టవంతుడు." అని సెలవిచ్చెను. ఈ అమూల్యమైన సిద్ధాంతము దృష్ట్యా ఆర్థిక త్యాగాల కొన్ని ఉదాహరణలను " బహుశా ఎవరో ఒకరి హృదయంలో నా భావం ప్రభావం చూపును" అనే నమ్మకం, దుఆతో నేను మీ ముందు ప్రస్తావించెదను.

**మొదటి శకములోని కొన్ని ఉదాహరణలు:**

రండి! ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తేజస్సును తమ కన్నులతో వీక్షించు భాగ్యమును పొంది, వారి (స) సాన్నిహిత్యం ద్వారా అనుగ్రహం పొంది, వారు (స) చూపిన మార్గదర్శనమునకు అనుగుణముగా తమ జీవితాలను మలచుకొని వారందరు ఆకాశములోని నక్షత్రముల వలే మిరిమిట్లు గొల్పుచూ కనువిందు చేసే ఆ సహాబ రిజ్వానుల్లాహ్ అలైహిం అజ్మయీన్‌ల ఉదాహరణలతోనే ఈ ఘట్టమును ప్రారంభించెదము. వీరు ఎంతటి అదృష్టవంతులనగా, వీరితో అల్లాహ్ తాలా సంతృప్తి చెందను, వీరు అల్లాహ్ తాలాతో సంతృప్తి చెందిరి. వీరి నడవడికను శాశ్వత మార్గదర్శనమని పరమ పవిత్రుడైన సందేశహరుడు (స) బోధించిరి.

దైవ మార్గములో ఖర్చు చేయు సంఘటనలతో ఇస్లాం చరిత్ర మొత్తము నిండి యున్నది. అనుచర వర్గీయులు ఈ ఇస్లాం బోధనపై ఎంతగా ఆచరించి చూపినారనగా ప్రపంచములోనే వారికి ఉదాహరణలు మరెక్కడ లభించవు. హజ్రత్ ఉమర్ (ర) ఒక యుద్ధసమయంలో తమ సగం ఆస్తిని అప్పగించి నేను అందరి కన్న ఎక్కువ పుణ్యమును సాధించుకున్నాను అని ఆలోచించసాగెను. మరి కొంత సమయంలో హజ్రత్ అబూబకర్ (ర) తన సంపధనంతయు హుజూర్ గారి సన్నిదిలో అప్పగించిరి.

దైవమార్గములో ఖర్చుచేయు విషయంలో ఒకరితో ఒకరు పోటీపడే లక్షణంను అనుచర వర్గీయులు మన ప్రియతమ నాయకులు, ప్రపంచ సంబోధకుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా నేర్చుకొనిరి. హుజూర్ (స) గారే వారి హృదయాలలో పరిశుద్ధతను కల్పించిరి. అంతేగాకా దైవమార్గంలో అసంఖ్యాకముగా ధనమును త్యాగం చేయు విత్తనమును వారి హృదయాలలో నాటిరి. ఈ విత్తనం ఫలములను అందించినప్పుడు, మరియు దైవమార్గములో ఖర్చు చేయు సంఘటనలు, త్యాగాల స్ఫూర్తి హుజూర్ (స) దృష్టికి వచ్చినచో వారి (స) శుభప్రదమైన ముఖము ఆనందముతో వెలుగులు జిమ్మినట్లు కనిపించేది. ఒక రైతు తాను వెదజల్లిన విత్తనాలు మెలకెత్తి పచ్చదనంతో నిండియున్నచో ఏ విధముగా ఆనందించునో, అంతకు రెట్టింపుగా వారు (స) ఆనందించేవారు. అందుకు తగిన ఒక ఉదాహరణ మీ ముందు ప్రవేశపెట్టెదను.

హజ్రత్ జరీర్ (ర) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి కొందరు పేదవారు వచ్చిరి. వారి కాళ్ళకు చెప్పులు లేకుండెను. కప్పుకోవడానికి దుస్తువులు లేకుండెను. వారి పరిస్థితి చూసి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కలత చెందిరి. సహబాలను ప్రోగుచేసి ప్రసంగించిరి. వారి కోసం దాన ధార్మలు చేయమని ప్రోత్సహించిరి. సహబాలు, దీనార్, దిరహం, దుస్తువులు, జొన్నలు, ఖర్జూర పండ్లు మొ॥నవి ఆ పేదవారికి దానము చేసిరి. రెండు కుప్పల దుస్తువులు, ధాన్యము ప్రోగు అయినాయి. హజ్రత్ జరీర్ (ర) మరల ఇట్లనిరి: ఈ దృశ్యాన్ని చూసిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బంగారపు డాలు మెరిసినట్లు ఆనంద భరితముగా ఉండిరి.

(సహీ ముస్లిం, కితాబుజ్జకాత్, బాబ్ అల్ హస్ అలస్సదఖతి)

పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క ఈ సూక్తి "లన్‌త నాలు బిర్ర అత్తా తున్‌ఫికూ మిమ్మా తుహిబ్బూన్ " (ఆలే ఇమ్రాన్ : 93) అనగా " మీకు అత్యంత ప్రీతికరమైన దానిని త్యాగము చేయనంత వరకు మీరు పుణ్యమును ఎన్నడు పొందలేరు." అవతరించిన తరువాత విధేయత గల అనుచరుల (సహబాల) చర్యను ఒక్కసారి వీక్షించండి, వారు తమ అత్యంత ప్రియమైన ప్రతి వస్తువును వారు దైవ మార్గములో ఖర్చు చేయుటకు నిశ్చయించుకున్నారని చూపరులు భావించుకొందురు. మదీన పట్టణంలో అందరికన్న ఎక్కువ తోటలు హజ్రత్ తలహ్ (ర) గారికి ఉండేవి. బైరిహా అనే ఒక తోట వారికి అత్యంత ప్రియమైనది. ఆ తోట మస్జిద్ నబ్వీకి సమీపంలో ఉన్నది. హుజూర్ (స) పదే పదే ఆ తోటకు వెళ్ళేవారు. ఆ తోటలో వీచే చల్లటి గాలి, తీయని మంచినీరును హుజూర్ (స) ఎంతగానో ఇష్టపడేవారు. ఈ సూక్తి అవతరించిన వెంటనే హజ్రత్ అబూ తలహ్ (ర) దైవ మార్గములో ఆ తోటను అంకితం చేసిరి.

హజ్రత్ ఇబ్నే ఉమర్ (ర) ఇలా తెల్పిరి: ఈ సూక్తి అవతరించినప్పుడు నాకు అత్యంత ప్రీతి కరమైన వస్తువు ఏమిటి? అని నేను ఆలోచించసాగాను. రోమ్ దేశానికి చెందిన నా (బానిసరాలు) సేవకురాలిపై నాకు అమితమైన ప్రేమ ఉన్నదని భావించి, వెంటనే నేను ఆ సేవకురాలికి స్వతంత్రమును కల్పించాను.

(హిలాతుల్ అవ్‌లియా, సంపుటి 1, పుట 295).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఘటన కూడ చాలా వింతతో కూడిన విశ్వాసభరితముగా ఉన్నది. ఇది వారి స్వచ్ఛమైన మనోభావానికి పూర్తిగా అద్దం పడుతుంది. ఒకసారి వారు అనారోగ్యమునకు గురి అయ్యిరి. అయినా కూడ వారికి చెప కూర తినాలనే కోరిక అమితముగా కలుగసాగెను. అతి కష్టము మీద ప్రజలు ఒక చెపను పట్టుకొచ్చిరి. వండి వారి ముందు పెట్టిరి. వారు ఒక్క ముక్క కూడ నోటిలో పెట్టక ముదే ఒక యాచకుడు తలుపును తట్టి యాచించసాగెను. వారు వెంటనే చెప కూర మొత్తమును అతనికి ఇచ్చివేసిరి. మీరు చెపల కూర తినండి, ఆ యాచకుడికి మేము డబ్బులు ఇచ్చెదము తద్వారా అతడు తన అవసరములను తీర్చుకొనును అని ప్రజలు వారికి నచ్చజెప్పిరి. అందుకు హజ్రత్ ఉమర్ ప్రస్తుతం ఈ చెపల కూరయే నాకు అన్నింటికన్న ప్రియమైనది. ఇష్టమైనది. కావున దీనినే నేను దాన రూపములలో ఇవ్వాలని నిర్ణయించుకున్నానని సమాధానం ఇచ్చిరి.

**(హులతుల్ అవ్‌లియా, సంపుటి 1, పుట 297)**

హజ్రత్ సల్మాన్ ఫార్సి (ర) మదాయిన్‌కు గవర్నర్‌గా నియమించబడిరి. వారికి కోశగారము నుండి ఐదువేల దిర్‌హమ్‌లు చెల్లించేవారు. వారికి ఆ డబ్బు చెల్లించిన వెంటనే వారు ఆ డబ్బును దైవ మార్గములో ఖర్చు చేసేవారు. ఆపై చాపలు, విసన కర్రలు అల్లి వాటిని విక్రయించి జీవనం కొనసాగించేవారు.

**(అల్ ఇస్తియాబు సంపుటి 2, పుట 572)**

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ (ర) ఇట్లనిరి: నేను హజ్రత్ ఆయిషా (ర) మరియు హజ్రత్ అస్మా (ర) లను మించిన దానధర్మములు చేయువారిని ఎవరిని చూడలేదు. వారు దానధర్మాలు చేయు విధానం భిన్నముగా ఉండేది. హజ్రత్ ఆయిషా (ర) కొద్ది కొద్దిగా ధనమును ప్రోగు చేసి ఒకేసారి ఆ ధనమును పంచిపెట్టేవారు. కాని హజ్రత్ అస్మా (ర) ఏ వస్తువును కూడ వారు తమ వద్ద నిల్వ చేసుకునేవారు కాదు. **(అల్ అదబుల్ ముఫ్రద్ బాబ్ అస్సఖావత్)**

ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిళలకు దైవ మూర్గములో త్యాగాలు చేయమని హితబోధ చేసిరి. ఆ తరువాత వారు ఇంటికి చేరుకోవడానికి ముందే హజ్రత్ ఇబ్నే మసుఊద్ (ర) గారి శ్రీమతి హుజూర్ (స) వద్దకు చేరుకొని తన వద్ద గల ఖరీదైన ఆభరణములన్నింటిని దైవమార్గములో అంకితం చేసిరి. **(సహీ బుఖారి, కితాబు జ్జకాత్)**

ఈ కొన్ని ఉదాహరణలు మీ ముందు ప్రస్తావించాను. వాస్తవమేమనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర దృక్పథం అనుచరులను ఎంతగా ప్రభావిత మొనర్చినదనగా, వారందరు తమలో తాము మైమరిచిపోయిరి.

వారందరు దైవ మార్గములో అర్పించుకోవడం, దైవ మార్గములో ఖర్చు చేయడం వంటి వాటిని ఆచరించి చూపిన విధానాలకు ఉదాహరణలు ఎక్కడా లభించవు.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz